

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV
STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 07 | సంచిక 183 | ఎడిటర్ : బరిగెల శివ | బుధవారం 03, జూన్ 2026 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పంజాబ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్









# రాజకీయ పార్టీలు.. రంకెలేస్తున్నాయి!

ప్రజల ఆత్మ గౌరవాన్ని అణిచివేస్తున్న పాలకులు

ప్రజా సమస్యల పరిష్కారం కన్నా రాజకీయాల స్వార్థాలకే విలువ ఎక్కువ

క్రమశిక్షణ తప్పుతున్న రాజకీయ నేతలు

రాజకీయ నాయకుల బలవంతపు స్వార్థాలను ప్రజలపై రుద్దుతున్నారు

పార్టీలు మారితే పలుకుబడితో కూడిన పదవులు లభిస్తున్నాయి

కన్నతల్లి లాంటి పార్టీలను కళ్ళ ముందే కనుమరుగు చేస్తున్నారు

రాజకీయాల్లో పై స్థాయి సాధించడం కోసం తెగ ఆరాటపడుతున్నారు

అన్ని రాజకీయ పార్టీలు కేంద్రం గుప్పిట్లో కీలుబొమ్మలే

కేంద్రానికి వంగి దండం పెట్టడం తప్ప ప్రశ్నించిన దిక్కు లేదు

పాలకులను ప్రశ్నించాల్సింది పార్టీలా... ప్రజలా...

ప్రభుత్వ అధికారుల అండతోనే రంకెలేస్తున్న రాజకీయ పార్టీలు

అధికార వర్గం అండ చూసుకొని విర్రవీగుతున్న నాయకులు

డాక్టర్ బరిగెల శివ

హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)

ప్రజలకు ఇచ్చిన హామీలను వదిలేసి ప్రజలను మోసగిస్తున్న రాజకీయ పార్టీలన్నీ రంకెలేస్తున్నాయని డాక్టర్ బరిగెల శివ తన అభిప్రాయం వ్యక్తం చేశారు.రాజకీయ పార్టీలను ఎంత జోకుతే అంత విలువ వస్తుందని అలా కాకుండా రాజకీయాలకు విరుద్ధంగా ఎంత నిజాయితీగా నిలబడితే అంత అణిచివేత నడుస్తుందని మండిపడ్డారు.మేధావులు ఎవరిని మెచ్చుకుంటున్నారో ఎవరిని అనుసరిస్తున్నారు ఏ రాజకీయ పార్టీకి వత్తాసు పలుకుతున్నారో ఏ రాజకీయ పార్టీని విమర్శిస్తున్నారో రాజకీయ పాలకులకే కాకుండా ప్రజలకు ప్రజాస్వామ్యవాదులకు ఏమాత్రం అర్థం కావడం లేదన్నారు.మేధావి వర్గం అంతా ఉద్యమకారుల రూపంలో గ్రూపులుగా విభాగింపబడి పలు రాజకీయ పార్టీలను జోకుతున్నారని తీవ్రంగా విమర్శించారు.ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ ప్రజలకు అనుకూలమైన రీతిలో సేవలు అందించలేని రాజకీయ పార్టీలను పెద్ద ఎత్తున పొగడబడడానికి రాజకీయ పార్టీల

- మిగతా 2లో..






డాక్టర్ బరిగెల శివ
జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్







## రాష్ట్రాన్ని 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా మార్చడమే లక్ష్యం: సీఎం రేవంత్ రెడ్డి

పరేడ్ గ్రౌండ్స్‌లో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ వేడుకలు

ప్రభుత్వ పురోగతిని వివరించిన సీఎం రేవంత్ రెడ్డి

అన్ని ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్‌ను ఆదరిస్తున్నారని హర్షం

4.5 లక్షల ఇళ్లు నిర్మించాలన్నదే లక్ష్యమని వెల్లడి

30 నెలల్లో ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేర్చామన్న సీఎం

2



## టీమిండియాకు కొత్త స్పిన్ బౌలింగ్ కోచ్

స్పిన్ బౌలింగ్ కోచ్‌గా సాయిరాజ్ బహుతులే నియామకం

భారత మాజీ స్పిన్నర్ అయిన బహుతులేకు

కోచింగ్‌లో అపార అనుభవం

హెడ్ కోచ్ గంభీర్‌తో కలిసి

పనిచేయనున్న బహుతులే

అఫ్ఘనిస్థాన్‌తో జరిగే టెస్టు

నుంచి బాధ్యతలు

5



## 2027 గోదావరి పుష్కరాలు చరిత్రలో నిలిచిపోవాలి: చంద్రబాబు

7

## పవన్ కల్యాణ్ తెలంగాణలో తిరగొద్దని మేం చెప్పడం లేదు: మంత్రి పొన్నం ప్రభాకర్

పవన్ కల్యాణ్ తెలంగాణ ప్రజలకు క్షమాపణ

చెప్పాలని మంత్రి డిమాండ్

రాష్ట్ర ఏర్పాటును వ్యతిరేకించిన పవన్ సభ

పెట్టడంపై ఆగ్రహం

ఆవిర్భావ దినోత్సవాన పవన్ సభకు అనుమతి

నిరాకరించిన పోలీసులు

పవన్ ఒక పెయిడ్ ఆర్టిస్ట్ అంటూ

పొన్నం తీవ్ర విమర్శలు

3





## ఉద్యమస్ఫూర్తిలో ఊహకందని గర్వం

నాటి ఉద్యమం నేటి జ్ఞాపకం

పోరాటాల కేంద్రంగా సాగినినా తెలంగాణ ఉద్యమం

ప్రాణాలను లెక్కచేయకుండా ఉద్యమాలు చేసారు

ప్రత్యేక తెలంగాణ ఉద్యమ జ్ఞాపకాలు

నాటి ఉద్యమంలో జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకమైనది

సహచర మిత్ర బృందంతో తెలంగాణ ఉద్యమంలో కదం

తొక్కిన డాక్టర్ బరిగెల శివ

ఢిల్లీ జంతర్ మంతర్‌లో తెలంగాణ స్వరం వినిపించిన జర్నలిస్టులు

2

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE

# రాష్ట్రాన్ని 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా మార్చడమే లక్ష్యం: సీఎం రేవంత్ రెడ్డి

**పరేడ్ గ్రౌండ్స్‌లో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ వేడుకలు**
**ప్రభుత్వ పురోగతిని వివరించిన సీఎం రేవంత్ రెడ్డి**
**అన్ని ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్‌ను ఆదరిస్తున్నారని హర్షం**
**4.5 లక్షల ఇళ్లు నిర్మించాలన్నదే లక్ష్యమని వెల్లడి**
**30 నెలల్లో ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేర్చామన్న సీఎం**



**హైదరాబాద్, జూన్ 2 (జై భీమ్ న్యూస్) :**

ప్రపంచానికే తెలంగాణను గేట్‌వేగా నిలబెట్టాలన్నది తన కల అని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. దానికి తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంటే మార్గమని తెలిపారు. 2034 నాటికి 1 ట్రిలియన్ డాలర్లు, 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా నిలబెట్టాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమని స్పష్టం చేశారు. దీనికి ప్రజల అండదండలు, సహకారం కావాలని కోరారు. ప్రజల ఆశీర్వాదంతో ఈ లక్ష్యాన్ని చేరుకుంటామని విశ్వాసం వ్యక్తం చేశారు. తెలంగాణ అభివృద్ధికి ప్రతిఒక్కరూ పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్స్‌లో జరిగిన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాల్లో సీఎం ఈ వ్యాఖ్యలు చేశారు. అంతకుముందు ఆయన, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అమరవీరుల స్తూపం వద్ద నివాళులర్పించారు. అనంతరం సీఎం జాతీయ జెండాను ఎగురవేసి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. రెండున్నరేళ్లలో అన్ని ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్‌పై అభిమానం చూపారని సీఎం రేవంత్ తెలిపారు. ఈ ఆదరణ తమ ప్రభుత్వంపై మరింత బాధ్యతను మోపిందన్నారు. ఏ రాష్ట్రంలోనూ లేని తరహాలో తెలంగాణలో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు. రాచరిక ఆలోచనలను ఓడించి ప్రజా ప్రభుత్వాన్ని ప్రజలు గెలిపించారని వ్యాఖ్యానించారు. 30 నెలల్లో ప్రజల ఆశలు, ఆశయాలను నెరవేర్చడంలో విజయం సాధించామని పేర్కొన్నారు. 2047 విధాన పత్రంలో రైతులకు ప్రాధాన్యం ఇచ్చామని తెలిపారు. రాష్ట్రంలో 2.36 కోట్ల టన్నుల పంట దిగుబడులు రావడం గర్వకారణమన్నారు. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా రైతుల నుంచి చివరి గింజ వరకూ కొంటామని పునరుద్ఘాటించారు. రాష్ట్రంలో జొన్న, మొక్కజొన్న సాగు గణనీయంగా పెరిగినట్లు వెల్లడించారు. తెలంగాణ హక్కుల సాధన కోసం అన్ని వేదికల్లో పోరాడుతున్నామని రేవంత్ రెడ్డి తెలిపారు. ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్ట్‌కు తిరిగి ప్రాణం పోస్తున్నామని పేర్కొన్నారు. తుమ్మిడిహట్టి నిర్మాణం కోసం మహారాష్ట్ర ప్రభుత్వంతో చర్చలు జరుపుతున్నట్లు చెప్పారు. మరోవైపు తెలంగాణ మహిళలు దేశానికే ఆదర్శంగా నిలిచారన్నారు. ఆడబిడ్డలను పారిశ్రామికవేత్తలుగా మార్చేందుకు రూ.లక్ష కోట్ల రుణాలిస్తామని తెలిపారు. ఇప్పటికే రూ.60 వేల కోట్ల సున్నా వడ్డీ రుణాలు అందజేశామన్నారు. మహాలక్ష్మి పథకం కింద మహిళలు రూ.10 వేల కోట్ల విలువైన ప్రయాణాలు సాగించారన్నారు. తెలంగాణ సాధన కోసం నిరుద్యోగ యువత పోరాటం చేసిందని ఈ సందర్భంగా సీఎం గుర్తుచేశారు. ఉద్యోగ నియామక ప్రక్రియను పకడ్బందీగా చేపడుతున్నట్లు తెలిపారు. విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొస్తున్నామన్నారు. విద్యార్థుల్లో నైపుణ్యం పెంచే దిశగా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. మరోవైపు పేదల జీవన స్థితిగతులు ఎలా ఉంటాయో తనకు తెలుసని తెలిపారు. అందుకే ఇందిరమ్మ ఇండ్ల కోసం రూ.20,400 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. 4.5 లక్షల ఇళ్లు నిర్మించాలన్నది ప్రభుత్వం లక్ష్యమని వెల్లడించారు. ఈ ఏడాది మూడున్న లక్షల ఇళ్లు మంజూరు చేసినట్లు తెలిపారు.

# టీమిండియాకు కొత్త స్పిన్ బౌలింగ్ కోచ్

**స్పిన్ బౌలింగ్ కోచ్‌గా సాయిరాజ్ బహుతులే నియామకం**
**భారత మాజీ స్పిన్నర్ అయిన బహుతులేకు కోచింగ్‌లో అపార అనుభవం**
**హెడ్ కోచ్ గంభీర్‌తో కలిసి పనిచేయనున్న బహుతులే**
**అఫ్గానిస్థాన్‌తో జరిగే టెస్టు నుంచి బాధ్యతలు**

**ఢిల్లీ, జై భీమ్ న్యూస్**

భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) కీలక నిర్ణయం తీసుకుంది. టీమిండియా సీనియర్ పురుషుల జట్టు స్పిన్ బౌలింగ్ కోచ్‌గా భారత మాజీ లెగ్ స్పిన్నర్ సాయిరాజ్ బహుతులేను నియమించింది. ఆఫ్ఘనిస్థాన్‌తో జరగనున్న ఏకైక టెస్టు మ్యాచ్ నుంచి బహుతులే బాధ్యతలు స్వీకరించనున్నాడు. భారత జట్టు స్పిన్ వనరులను బలోపేతం చేసే వ్యూహంలో భాగంగా ఈ నియామకం జరిగింది. 53 ఏళ్ల బహుతులే 2001-2003 మధ్య కాలంలో భారత్ తరపున రెండు టెస్టులు, ఎనిమిది వన్డేలకు ప్రాతినిధ్యం వహించాడు. సుదీర్ఘమైన ఫస్ట్ క్లాస్ కెరీర్‌లో 630 వికెట్లు పడగొట్టి, 6,176 పరుగులు సాధించాడు. ఆ తర్వాత కోచ్‌గా విదర్భ, కేరళ, గుజరాత్, బెంగాల్ జట్లకు పనిచేశాడు. ఐపీఎల్‌లో రాజస్థాన్ రాయల్స్, పంజాబ్ కింగ్స్‌కు కూడా సేవలందించాడు. 2022లో అండర్-19 ప్రపంచకప్ గెలిచిన భారత జట్టుకు బౌలింగ్ కోచ్‌గా వ్యవహరించాడు. ప్రస్తుత కోచింగ్ బృందంలో హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్, బ్యాటింగ్ కోచ్ సితాన్షు కొటక్, ఫాస్ట్ బౌలింగ్ కోచ్ మోర్నీ మోర్కెల్, ఫీల్డింగ్ కోచ్ టి. దిలీప్‌తో కలిసి బహుతులే పనిచేయనున్నాడు. పలు సందర్భాలలో ఇండియా 'ఏ' మరియు సీనియర్ పురుషుల జట్లకు స్పెషలిస్ట్ బౌలింగ్ కోచ్‌గా పనిచేశాడు. 2021 నుంచి 2024 వరకు బీసీసీఐకి చెందిన నేషనల్ క్రికెట్ అకాడమీ కోచింగ్ సిబ్బందిలో కీలక సభ్యుడిగా ఉన్నాడు. ఈ నియామకంపై బహుతులే స్పందించాడు. "భారత జట్టుకు స్పిన్ బౌలింగ్ కోచ్‌గా నియమితులు కావడం గొప్ప గౌరవంగా భావిస్తున్నాను. ఆటగాడిగా దేశానికి ప్రాతినిధ్యం వహించడం గర్వకారణం. ఇప్పుడు కోచింగ్ రూపంలో మరోసారి భారత క్రికెట్‌కు సేవ చేసే అవకాశం రావడం చాలా ప్రత్యేకం" అని బహుతులే ఒక ప్రకటనలో తెలిపాడు.

# రాజకీయ పార్టీలు రంకెలేస్తున్నాయి

మొదటి పేజీ తరువాయి

అనుబంధం మీడియాలు ఉరకలేస్తున్నాయని తీవ్రంగా నిలదీశారు.రాజకీయ పార్టీలు అన్నాక సభలు సమావేశాలు ప్రజలను ఆకర్షించుకోవడానికి వివిధ కార్యక్రమాలు చేసుకునే అవకాశాలు ఉంటాయని అలాంటిది ఏ రాష్ట్రంలోనైనా ఏ ప్రాంతంలోనైనా అధికార పార్టీలో ఉన్న ప్రభుత్వాలు ఇతర పార్టీలలోని రాజకీయ నాయకులు వాళ్లకు అనుకూలమైన పార్టీలకు సంబంధించిన సభలకు సమావేశాలకు అనుమతులిస్తూ వాళ్లకు గిట్టని పార్టీల నాయకులకు సంబంధించిన సభలకు సమావేశాలకు అనుమతులు నిరాకరిస్తూ రాజకీయ నీతిని పాటిస్తున్నారని ప్రజలు రాజకీయ పార్టీలపై వ్యతిరేకతను వ్యక్తపరుస్తున్నారని తెలిపారు.

**జోరందుకున్న రాజకీయ ఆధిపత్యం..**

ప్రజాసేవను పెడచెవిన పెడుతూ ప్రజల మనోభావాలను దెబ్బతీస్తూ రాజకీయ ఆధిపత్యం సాధించుకోవడం కోసం రాజకీయ నాయకులు ఉరుకులాడుతున్నారని తీవ్రంగా మండిపడ్డారు.ప్రాంతాల మధ్య చిచ్చురేపడం రాజకీయ పార్టీలకు కొత్తిమీకానప్పటికీ ప్రాంతాల మధ్య గొడవలు రగులుకోవడానికి అసలు కారకులైన నాయకులను వదిలేసి ప్రాంతాల మధ్య ప్రమాదాలు సృష్టించాలనే ఆలోచన లేని వ్యక్తులను,రాజకీయ నాయకులను మూకుమ్మడిగా విమర్శలకు దిగుతున్నారని గుర్తు చేశారు.ఆర్థిక లావాదేవీల వ్యాపారాలలో వస్తున్న వ్యత్యాసాల వల్ల రాజకీయ ఆధిపత్యపు పోరు ఎక్కువగా బలపడుతుందని విశ్లేషించారు.రాజకీయ పోరాటాలతో సాధించుకున్న అభివృద్ధిని ప్రస్తావించాల్సి వస్తే నాయకులు తప్ప ప్రజా ప్రతినిధులు తప్ప ప్రభుత్వ ఉన్నత అధికారులు తప్ప ప్రాంతాలవారీగా పేద ప్రజలు ఎక్కడ అభివృద్ధి చెందిన దాఖలాలు లేవని స్పష్టం చేశారు.రాజకీయ పార్టీలు అభివృద్ధి చెందాలని సభల కోసం సమావేశాల కోసం ప్రభుత్వ సొమ్మును ప్రజల సొమ్మును కోట్లకు కోట్ల రూపాయలు ఖర్చు చేస్తూ ప్రజలను నమ్మించే పనిలో నిమగ్నమవుతున్న రాజకీయ పార్టీలు ఏమాత్రం అభివృద్ధి చెందలేదనేది గుర్తుకు పెట్టుకోవాలన్నారు.ప్రజాభివృద్ధి పట్ల నిబద్ధతో పనిచేసే రాజకీయ పార్టీ మాత్రమే అభివృద్ధి చెందుతాయని అలాంటి రాజకీయ పార్టీలు ప్రాంతాలతో సంబంధం లేకుండా రాష్ట్రాలతో సంబంధం లేకుండా ప్రజల మనసును ప్రజల విశ్వాసాన్ని సునాయాసంగా గెలుచుకోగలుగుతాయని పేర్కొన్నారు.జాతీయ స్థాయి పార్టీలు దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలను విచ్చిన్నం చేస్తూ ప్రజలను అభివృద్ధి చేయడంలో పూర్తిగా విఫలమవుతున్నారని అదంతా జాతీయస్థాయి రాజకీయ ఆధిపత్యపు పోరుకోసమే సాగుతున్న రాజకీయ నాట్యమన్నారు.కేంద్రంలో బిజెపి కాంగ్రెస్ పార్టీలు రాజకీయ ఆధిపత్యం కోసం పోరాటాలు చేస్తుండగా మూడు దఫాలుగా బిజెపి పార్టీ పైస్థాయి సాధించడం అందులో ముఖ్యంగా ప్రతి రాష్ట్రంలో రాజకీయ పార్టీలను అణిచివేస్తూ కేసుల పాలు చేస్తూ విచ్ఛిన్నం చేస్తూ చిన్నాభిన్నం చేస్తూ ప్రజాస్వామ్యాన్ని తీవ్రంగా అణిచివేస్తూ రాజకీయ ఆధిపత్యాన్ని కొనసాగిస్తుందని తీవ్రంగా విమర్శించారు.దేశంలో ప్రతి రాష్ట్రంలోని ముఖ్యమంత్రుల ఆస్తులను పరిగణలోనికి తీసుకుంటూ పరిశీలించాల్సి వచ్చినప్పుడు దుబారా పనులు చేసి వేలకోట్లు లక్షల కోట్లు సంపాదించిన నాయకులే ఎక్కువగా ఉన్నారన్నారు.తాతలనాటి స్థిరాస్తులు లేనటువంటి నాయకులు మధ్యస్థంగా రాజకీయ పదవి లభించగానే ఉన్నపాటిగా కోట్ల కోట్ల ఆస్తులు ఎలా సంపాదిస్తున్నారు అంటూ నిలదీశారు.ప్రస్తుత రాజకీయాల్లో రాజకీయ పదవి అంటేనే అక్రమంగా ఆస్తులు సంపాదించుకునే ఒక వ్యసనం లాగా వాడుకుంటున్నారని అందులో భాగంగానే ప్రతి రాష్ట్రంలో రాజకీయ ఆధిపత్యపు పోరు కొనసాగుతుందని ఎన్నిసార్లు ఎక్కువగా అధికారం సంపాదించుకుంటే అన్నిసార్లు లెక్కలేనన్ని కోట్ల రూపాయలు సంపాదించుకోవచ్చునని రాజకీయ నాయకులు ఉబలాట పడుతున్నారన్నారు.

**స్వార్థ రాజకీయాలు శాసిస్తున్నాయి..**

రాజకీయ పార్టీలు అన్నాక ఎత్తుపల్లాలు తప్పవని కొన్నిసార్లు గెలవడం మరికొన్నిసార్లు ఓడిపోవడం సహజమని గెలిచిన రాజకీయ పార్టీ గొప్పోళ్ళని ఓడిపోయిన రాజకీయ పార్టీ సామాన్యులని భావించాల్సిన అవసరం లేదన్నారు.ప్రతి రాజకీయ పార్టీ గడ్డుకాలాన్ని ఎదుర్కోవాల్సి వస్తుందని అలాంటి గడ్డుకాలకు పరిస్థితుల్లో రాజకీయాలను వదిలేసి సొంత వ్యాపారాలకు తావివ్వకుండా ప్రజల మధ్యలో ప్రజల కొరకు ప్రజల పక్షాన నిలబడగలిగిన నాయకులకు ఎల్లవేళలా గౌరవ మర్యాదలు దక్కుతాయన్నది మాత్రం వాస్తవన్నారు.అసలు రాజకీయాలను పక్కనపెట్టి అడ్డగోలు రాజకీయాలకు పాల్పడుతున్న రాజకీయ నాయకులు వ్యక్తిగత స్వార్థం పెంచుకొని రాజకీయ స్వార్థాన్ని బలపరుచుకుంటున్నారని అధికారం సంపాదించుకోవడం కోసం ఎన్ని రకాల స్వార్థాలను బలపరుచుకుంటున్నారో నేటి రాజకీయ పార్టీలను గమనిస్తుంటే సునాయాసంగా తెలిసిపోతుంది అన్నారు.ప్రజలేమో రాజకీయ నాయకులపై నమ్మకంతో విశ్వాసంతో ఉంటుంటే రాజకీయ నాయకులు ప్రజల విశ్వాసాలను ప్రజల నమ్మకాలను ఆసరాగా చేసుకుని రాజకీయ స్వార్థాన్ని బలపరుచుకుంటూ రాజకీయ ఆధిపత్యాలను స్వార్థ పూరిత రాజకీయాలను పెంపొందించుకుంటున్నారని గట్టిగా నిలదీశారు.భరించరాని విషయం ఏమిటంటే దేశవ్యాప్తంగా ఏ రాష్ట్రంలో చూసిన అధికారంలో ఉన్న రాజకీయ పార్టీలకు చెందిన ప్రజాప్రతినిధులు మాత్రమే స్వార్థపూరిత రాజకీయాలను పెంపొందిస్తున్నారని వాటిని బలపరుస్తున్నారని తీవ్రంగా హెచ్చరించారు.ప్రతి రాజకీయ నాయకుని నోటి నుండి వచ్చే మొట్టమొదటి పదం ప్రజాభివృద్ధి అంటూ మొదలెడుతూ స్వార్థపూరిత రాజకీయాలకు జీవం పోసుకుంటున్నారని హేళన చేశారు.

**ఆత్మగౌరవం.....అభివృద్ధి.....**

ఏ రాష్ట్రంలో చూసిన ప్రజాభివృద్ధి అంతంత మాత్రమే అంటూ రాజకీయ పార్టీలు ప్రజలను ప్రలోభాలకు గురి చేస్తున్నంత కాలం అభివృద్ధి అనేది ఏ మాత్రం జరగదని వాస్తవంగా నమ్మాల్సిన అవసరం ఉందన్నారు.అలాంటి సందర్భాల్లో ప్రతి రాష్ట్రంలో ప్రజల ఆత్మ గౌరవానికి విలువనివ్వని ప్రభుత్వాలు ప్రజల జీవితాలను అభివృద్ధి పరుస్తున్నామంటూ ప్రజలను నమ్మించడమే కాకుండా మీడియా సమావేశాలు నిర్వహిస్తూ మీడియా చిట్ చాట్ నిర్వహిస్తూ ప్రజలపై ఎక్కడలేని ప్రేమానురాగాలను కనపరుస్తున్నారని విమర్శించారు.అభివృద్ధి అనేది తాత్కాలికమైన పదమని అది పూర్తిగా రాజకీయ నాయకుల పరిపాలన విధానాలపై ఆధారపడి ఉంటుందని గుర్తు చేస్తూ ఆత్మగౌరవం అనేది శాశ్వతమైన పదమని ఒకసారి ఏర్పడిన ఆత్మగౌరవం అంచలంచెలుగా ఎదుగుతూనే ఉండాలి గాని క్రమక్రమేనా అణచివేయబడుతూ దిగజార్చబడుతూ రాజకీయ పార్టీలకు చెందిన ప్రధాన నాయకుల మధ్య లోపాయకార ఒప్పందాలకు బలైపోతున్న సందర్భంలో ఆత్మగౌరవం నారాజు పడితే రక్షించే నాథులు కరువైతారన్నది గుర్తుంచుకోవాలన్నారు.రాజుల సొమ్ము రాళ్లపాలు అన్నట్లుగా ప్రజల సొమ్మును రాజకీయ నాయకులు ఇష్టారాజ్యంగా ఖర్చు చేస్తూ ప్రజాభివృద్ధి ముసుగులో ప్రజలకున్నటువంటి శాశ్వతమైన ఆత్మ గౌరవంపై పూర్తిగా దెబ్బకొడుతున్నారని గమనించాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు.పక్క ప్రాంతమోడు మహానాడు మీటింగ్ లంటూ తెలంగాణ నడిగడ్డపై గంతులు వేసే స్థితికి తెలంగాణ ఆత్మగౌరవం తాకట్టు పెట్టబడుతుందన్న సంగతిని తెలంగాణ ప్రజలు పసిగట్టాల్సిన అవసరం ఉందన్నారు.సమైక్యవాదుల కుట్రలను ఛేదించి చీల్చి చెండాడి తెచ్చుకున్న తెలంగాణలో మల్లా గావాల్లె గంతులేస్తామంటే తెలంగాణ ఆత్మగౌరవం ఎటు పోవాలంటూ సూటిగా ప్రశ్నించారు.పోరాటాల గడ్డపై పోరుగోడి పెత్తనం ఏందంటూ సూటిగా నిలదీశారు.ఎవరి మోజులో ఎవరు పడి ఎటువైపు నడుస్తున్నారో రాజకీయ పదవులు రాజకీయ పార్టీలు శాశ్వతం అని భావిస్తున్న రాజకీయ నాయకులు తేల్చుకోవాలన్నారు.రాజకీయ నాయకుల ప్రతి అడుగును గమనించలేనంత నిస్సహాయులు తెలంగాణ ప్రజలు కాదని సమయం దొరికినప్పుడు కర్రుగాల్చి వాత పెట్టడం ఎలా ఉంటుందో తెలంగాణ ప్రజలంతా ఆత్మగౌరవం సాక్షిగా చూపించగల సామర్థ్యం కలిగిన వాళ్ళని పరోక్షపు చురకలు చేశారు.దేశంలో బిజెపి పార్టీ రాజకీయ అధికారం కోసం అన్ని రాష్ట్రాల ఆత్మగౌరవాన్ని పూర్తిగా దెబ్బతీస్తుందని అదే పద్ధతులను పలు రాష్ట్రాలలోని ప్రభుత్వాలు పాటిస్తూ అధికారంలో ఉన్న పార్టీలు ఒకరినొకరు అలింగణం చేసుకుంటూ ఆప్యాయతగా నడుచుకుంటూ ప్రజల ప్రయోజనాలను పక్కనపెట్టి రాజకీయ జెండాలకు విలువనిస్తూ రాజకీయ పార్టీలకు విలువనిస్తూ రాజకీయ కార్యక్రమాలకు విలువిస్తూ సభలకు సమావేశాలకు ప్రాధాన్యతను పెంచుతూ రాజకీయ పార్టీల జెండాలలోని మాధుర్యాన్ని ప్రజలపై రుద్దడానికి ప్రయత్నం చేస్తున్నారే తప్ప ప్రజల ఆత్మగౌరవాన్ని కాపాడలేకపోతున్నారని తీవ్రంగా హెచ్చరించారు.అన్నింటికన్నా ఆత్మగౌరవం గొప్పదనేది ప్రతి రాష్ట్రంలోని ప్రజలు బలంగా విశ్వసిస్తున్నారని ప్రజల బతుకులు ప్రజల బాగోగులు బాగుపడకపోయినా తట్టుకోగలరు గాని ప్రజల ఆత్మగౌరవాన్ని ప్రాంతాల ఆత్మ గౌరవాన్ని దెబ్బ కొడుతున్న ప్రతి సందర్భంలో ఉద్యమాల పేరు మీద లెక్కలేనంతమంది ప్రజలు ప్రాణాలు కోల్పోవాల్సి వస్తుందని వివరించారు.మేధావి వర్గం రాజకీయాలను జోకే పనిలో రాజకీయా ప్రజా ప్రతినిధులను ప్రజలకు అనుకూలంగా మలిచే పనిలో నిమగ్నమవుతున్నారే తప్ప రాజకీయ స్వార్థాన్ని అభివృద్ధి పేరు మీద కొనసాగిస్తున్న ఆత్మగౌరవం అణిచివేతను మాత్రం ప్రజలకు చేరవేయడంలో శూన్యతను ప్రదర్శిస్తున్నారని తీవ్రంగా విమర్శించారు.అన్నింటికన్నా ఆత్మగౌరవాన్ని గౌరవిస్తూ ఆత్మగౌరవాన్ని బలపరిచే నాయకుల వైపు ప్రజలు మొగ్గు చూపాలని పిలుపునిచ్చారు.

# ఉద్యమస్ఫూర్తిలో ఊహకందని గర్వం

## నాటి ఉద్యమం నేటి జ్ఞాపకం

**పోరాటాల కేంద్రంగా సాగిననా తెలంగాణ ఉద్యమం**
**ప్రాణాలను లెక్కచేయకుండా ఉద్యమాలు చేసారు**
**ప్రత్యేక తెలంగాణ ఉద్యమ జ్ఞాపకాలు**
**నాటి ఉద్యమంలో జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకమైనది**
**సహచర మిత్ర బృందంతో తెలంగాణ ఉద్యమంలో కదం తొక్కిన డాక్టర్ బరిగెల శివ**
**ఢిల్లీ జంతర్ మంతర్‌లో తెలంగాణ స్వరం వినిపించిన జర్నలిస్టులు**



**హైదరాబాద్ జూన్ 2 (జై భీమ్ న్యూస్)**

ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమంలో తెలంగాణ జర్నలిస్టుల పాత్ర కీలకమని జై భీమ్ టీవీ ఫౌండర్, చైర్మన్ డాక్టర్ బరిగెల శివ పేర్కొన్నారు. 2011లో తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం ఆధ్వర్యంలో ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిర్వహించిన నిరసన కార్యక్రమంలో పాల్గొన్న సందర్భాన్ని ఆయన గుర్తు చేసుకున్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం దేశ రాజధానిలో నిర్వహించిన ఆందోళనల్లో జర్నలిస్టులు సైతం ఉద్యమకారులతో కలిసి తెలంగాణ ఆకాంక్షను కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లారని తెలిపారు. ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం విద్యార్థులు, ఉద్యోగులు, ప్రజా సంఘాలు, జర్నలిస్టులు చేసిన పోరాటాలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని అన్నారు.తెలంగాణ రాష్ట్రం సాధించిన నేటి తరుణంలో ఉద్యమ కాలంలోని జ్ఞాపకాలను గుర్తు చేసుకోవడం గర్వకారణమని డాక్టర్ బరిగెల శివ పేర్కొన్నారు. తెలంగాణ కోసం జరిగిన ప్రతి పోరాట ఘట్టం భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తుందని ఆయన అన్నారు.తెలంగాణ రాష్ట్ర సార్థకతను సాధించుకోవడం కోసం జరిగిన పోరాటంలో వీరమరణం పొందిన తెలంగాణ అమరవీరులకు అమరవీరుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు దేశ చరిత్రలోనే చిరస్థాయిగా నిలిచిపోనుందని అభివర్ణించారు.ఉక్కు పిడికిల్లాంటి ఉద్యమానికి ఆయువుపట్టులా నిలిచిన జర్నలిస్టుల బృందం ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ఉద్యమ కేంద్ర బిందువుగా నిలిచిందని గర్వపడ్డారు.ఆంక్షలతో కూడిన తెలంగాణ ఏర్పడ్డప్పటికీ 12 సంవత్సరాలు గడుస్తుండగా తెలంగాణ ప్రాంతం ప్రత్యేక రాష్ట్రంగా విభజన చట్టంలోని ఆంక్షలన్నీ కాల పరిమితులను దాటిపోయాయని నేడు తెలంగాణ రాష్ట్రం స్వతంత్ర రాష్ట్రంగా సంపూర్ణ తెలంగాణగా మార్పు చెందినదని తెలంగాణ వనరులను తెలంగాణ ఖనిజాలను తెలంగాణ ఆస్తులను తెలంగాణ సిరిసంపదలను కాపాడుకోవడం కోసం నాటి ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించిన జర్నలిస్టులు నేడు కొనసాగుతున్న సామాజిక తెలంగాణ కోసం తెలంగాణ వనరులను కాపాడుకోవడంలో మరింత క్రియాశీలక పాత్ర పోషిస్తూ నిజమైన జర్నలిజం అంటే ఎలా ఉంటుందో నాటి జ్ఞాపకాలను నాటి మధురానుభూతులను నేటి ఉద్యమాలతో సరిపోలుస్తూ ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఉద్యమ స్ఫూర్తిలో జర్నలిస్టులకు తిరుగు లేదంటూ..

**మీ..... డాక్టర్ బరిగెల శివ, జై భీమ్ సంస్థల ఫౌండర్ అండ్ చైర్మన్.**

# తెలంగాణ రాష్ట్ర సాధనలో బీఎస్పీ పాత్ర కీలకం : ఇబ్రాం శేఖర్





**హైదరాబాద్(జై భీమ్ న్యూస్)**

తెలంగాణ రాష్ట్ర సాధనలో బహుజన సమాజ్ పార్టీ (బీఎస్పీ) కీలక పాత్ర పోషించిందని,నాటి పార్లమెంట్‌లో బీఎస్పీకి చెందిన 39 మంది ఎంపీల బేషరతు మద్దతు వల్లే తెలంగాణ బిల్లు ఆమోదం పొందిందని బీఎస్పీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఇబ్రాం శేఖర్ అన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ గన్‌పార్క్‌లోని అమరవీరుల స్థూపం వద్ద అమరవీరులకు పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,తెలంగాణ ఉద్యమ పార్టీగా ఉన్న టీఆర్ఎస్‌కు అప్పట్లో లోక్‌సభలో కేవలం ఇద్దరు ఎంపీలు మాత్రమే ఉన్నారని, ఆ బలంతో తెలంగాణ బిల్లు ఆమోదం సాధ్యం కాదన్నారు. నాటి పార్లమెంట్‌లో కాంగ్రెస్ పార్టీలోనే తెలంగాణ బిల్లుపై తీవ్ర విభేదాలు ఉన్నప్పటికీ, బాబాసాహెబ్ అంబేద్కర్ చిన్న రాష్ట్రాల సిద్ధాంతాన్ని ముందుకు తీసుకెళ్లిన బీఎస్పీ అధినేత్రి కుమారి మాయావతి తెలంగాణకు ఎలాంటి రాజకీయ బేరసారాలు లేకుండా మద్దతు ప్రకటించారని గుర్తు చేశారు. లోక్‌సభలో 21 మంది, రాజ్యసభలో 18 మంది బీఎస్పీ ఎంపీలు కలిపి మొత్తం 39 మంది సభ్యుల మద్దతుతోనే తెలంగాణ బిల్లు ఆమోదం పొందిందని ఆయన పేర్కొన్నారు. మలి దశ తెలంగాణ ఉద్యమంలో ప్రాణత్యాగం చేసిన అమరవీరుల్లో అధిక శాతం మంది దళిత, గిరిజన, బీసీ, మైనారిటీ వర్గాలకు చెందిన బహుజన బిడ్డలేనని, అయితే రాష్ట్రం ఏర్పడిన తర్వాత వారి ఆశయాలు పూర్తిస్థాయిలో నెరవేరలేదని విమర్శించారు. పదేళ్ల పాటు బీఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం కూడా బహుజనులకు తగిన ప్రాధాన్యత ఇవ్వడం లేదని ఆరోపించిన ఆయన, నిధులు, నియామకాలు, పదవులు ఇప్పటికీ కొద్దిమంది చేతుల్లోనే కేంద్రీకృతమై ఉన్నాయని అన్నారు. అమరవీరుల ఆశయాలకు అనుగుణంగా సామాజిక న్యాయం, సమాన అవకాశాలు, బహుజన సాధికారత లక్ష్యంగా "బహుజన తెలంగాణ" నిర్మాణం కోసం బీఎస్పీ పోరాటం కొనసాగిస్తుందని ఇబ్రాం శేఖర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీరాం కృష్ణ, చీఫ్ జోన్ కోఆర్డినేటర్లు దయానంద్ రావు,ఈశ్వర్, హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు అలుగోలా రమేష్, బండారి శ్రీనివాస్, మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు విజయరాజ్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు దొడ్డి శ్రీనివాస్‌తో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

---

తెగించి కొట్లాడిన నేల..
సాధించింది స్వరాష్ట్ర కల..

తెలంగాణ అంటే
సరిహద్దుల భూభాగం కాదు,
ఇక్కడి మనుషుల ప్రాణంలో
ఒక భాగం..

అదొక యుద్ధం మాత్రమే అయితే
విజయమే తుది ఫలితం అయ్యేది.
కానీ అది విజయం కాదు,
విప్లవ స్ఫూర్తితో వదిలిన ప్రాణాలకు
కదిలి వచ్చిన అసాధ్యం..

ఏళ్లు సాగిన ఏలుబడి,
కూలబడిన కొత్త ఒరవడి..

"నా తెలంగాణ నాకొస్తే చాలు,
నాకేమీ లేకున్నా కడుపు నిండినంత బరాబర్" అని
నిమ్మళం చేసుకున్న రోజులవి..

తల్లడిల్లని తనువు లేదు,
ఢిల్లీని అడగని నోరు లేదు.
బలపం కట్టని కాలు లేదు,
జై కొట్టని చేయి లేదు..

ఊరికొక ఉరితాడు ఉయ్యాలలూగి,
విరిగిపోయిన మెడ నరాలెన్నో.
గుండె కండరాలు బిగించి బరిగీసి,
కొట్లాడిన కోట్లాది గుండెలెన్నో..

ఏ ఒక్క జెండా సొంతం కాదు తెలంగాణ ఫలితం..
సకల జనుల సౌభాగ్యం,
సాధించిన ఈ స్వరాష్ట్రం..

లాఠీ దెబ్బలను తాళలేక,
బూటు కాళ్లను ఆపలేక,
తొక్కిన కాళ్లను మొక్కిన నొసళ్లు..
ఏదేమైనా ఆగని పోరాటం అసలు..

ఆనాడు
అందరిది ఒకే మాట,
అందరిది ఒకే బాట.

అందుకే ఈనాడు
తెలంగాణ పాట మనందరి నోట..

జై తెలంగాణ...
జై జై తెలంగాణ...

తెలంగాణోళ్లందరికీ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు...
లాసా రచనలు

02.06.2026

స్వామి బెల్లపు (లాసా)
ఎస్సై ఆఫ్ పోలీస్
సీఐడీ–డీజీపీ కార్యాలయం
హైదరాబాద్.
9000218161.



---


కార్చిచ్చై రగిలింది తెలంగాణ..!
గంజి మెతుకుల కోసం వచ్చి...
గూడు కోసం చేరి...
కన్నతల్లి రొమ్మునే తన్నినోడికి...
నరనరాల్లో సాయుధ స్ఫూర్తిని నింపి,
ఆంధ్ర పాలకుల కంటికి కునుకు లేకుండా చేసి,
క్యాంపస్ గోడలను కంపింపజేసి,
తల కావరం అరిగే దాకా తరిమికొట్టింది...
కార్చిచ్చై రగిలింది తెలంగాణ..!
పక్క రాష్ట్ర మోడు తన్ని,
నా జాగలోకి వచ్చి,
"ఏడుంది తెలంగాణ?" అని ఎగతాళి చేసినోడికి...
రగిలే నెత్తురు కనికరమై కాదు,
ఉద్యమ జ్వాలగా ఎగిసింది.
సకల జనుల ఏకమై,
గల్లపట్టి గెంటిన తెలంగాణోదు గుర్తులేదా?
కార్చిచ్చై రగిలింది తెలంగాణ..!
నా బువ్వ తింటూ,
నా గంజినే గుంజుకున్నోడికి...
గుండెల్లో నాగళ్లను దింపిన చరిత్ర ఉంది,
కొడవళ్లతో కోసి కారమెట్టిన పోరాటం ఉంది.
ఉస్మానియా జ్వాలలతో ఎరుపెక్కిన నేల ఇది,
విద్యార్థుల నినాదాలతో రాజ్యాలే వణికిన గడ్డ ఇది.
కార్చిచ్చై రగిలింది తెలంగాణ..!
"నేనే దిద్దిన సంసారం" అని చెప్పినోడికి...
పేగు బంధాన్నే చింపేసిన గుండె ధైర్యం ఉంది.
ఎన్ని ఫ్యాక్టరీలు మూసి,
ఎన్ని కడుపులు కొట్టారో తెలంగాణకు తెలుసు.
ఎన్నికేసి తిని,
ఎనకేసుకోవాలని చూసిన చరిత్ర మర్చిపోలేదు.
కార్చిచ్చై రగిలింది తెలంగాణ..!
"తెలంగాణ నీ అయ్యా జాగీరా?" అని అడిగితే...
నాకైతే ఒక్కడే అయ్యా --- తెలంగాణ!
అవును... తెలంగాణ నా అయ్యా జాగీరే!
అని రొమ్ము విరిచి చెబుతున్నా.
కొట్లాటలు కొత్తేమీ కావు,
కయ్యానికి కాలుదువ్విన జాతి మాది.
"ఇదేనా నా తెలంగాణ?" అని ప్రశ్నిస్తున్నా,
సావొచ్చినా బెదరని అగ్గి కనికణై మండుతున్నా.
తెలంగాణ అంటే నేల కాదు...
నెత్తురు, నిప్పు, నినాదాల చరిత్ర..!
కార్చిచ్చై రగిలింది తెలంగాణ..!

# కూచిపూడి ప్రదర్శనలోని ప్రత్యేకతే వేరు

**కూచిపూడిలో అరుదైన ఘనత సాధించిన చిన్నారి ఆకుల హిరణ్యదా**
**తెలంగాణ ఆవిర్భావ దినోత్సవంలో కూచిపూడితో అదరగొట్టిన చిన్నారి.**
**క్లాసికల్ నృత్యాన్ని అలవోకగా ప్రదర్శించిశీది.**
**తెలంగాణ ఆత్మగౌరవ ప్రతీకకు అద్దం పట్టే విధంగా కళా ప్రదర్శనను చేసింది.**
**వీక్షకులకు కళ్ళు వీక్షకుల మనసును ఒక్కసారిగా ఆకర్షించింది.**
**చిన్నారుల ప్రతిభను ప్రోత్సహిస్తూ పెంచి పోషిస్తున్న తల్లిదండ్రులను అభినందించాలి.**
**కలమ్మ తల్లి గర్వపడేలా గురువు భూంపల్లి సుధీర్ రావు ఆధ్వర్యంలో శిక్షణ తీసుకుంటూ క్లాసికల్ డాన్స్ ని ప్రదర్శించిన చిన్నారిపై వెల్లువెత్తుతున్నఅభినందనలు.**

**హన్మకొండ జై భీమ్ న్యూస్:-**

అరుదైన రికార్డులను సొంతం చేసుకోవడంలో కూచిపూడి కళా ప్రదర్శన గణనీయమైనవిలువలను తెచ్చిపెడుతుందని ఆకుల హిరణ్యదా ప్రదర్శించిన కూచిపూడి ప్రదర్శన ఎంతో ప్రత్యేకతను సంతరింపచేసుకునేలా చేసింది.మంగళవారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆకుల శశికుమార్ కూతురు ఆకుల హిరణ్యదా శ్రీ చైతన్య హై స్కూల్ బట్టుపల్లిలో ప్రదర్శించిన కూచిపూడి ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. 9వ తరగతి చదువుతున్న హిరణ్యదా చిన్ననాటి నుండే క్లాసికల్ డాన్స్ పై ప్రత్యేక శ్రద్ధ కనపరుస్తూ తన గురువు వద్ద ఎంతో ఇష్టంగా కూచిపూడి నృత్యాన్ని నేర్చుకుని తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమంలో ప్రదర్శించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. గురువు బొంపల్లి సుధీర్ రావు నేతృత్వంలో నాట్యం నేర్చుకొని కూచిపూడి నాట్యం ప్రతిభ కనపరిచనహిరణ్యదాను ప్రతి ఒక్కరు అభినందించారు. కూచిపూడి నాట్యం చేసిన చిన్నారిని చూసి ఎంతగానో అభినందించిన నిర్వాహకులు మేమేంటోతో ఘనంగా సత్కరించారు. చిన్నప్పట్నుంచి కూచిపూడిలో తనదైనా శైలిలో ప్రతిభని చూపిస్తున్న చిన్నారిని పలువురు అభినందిస్తూ భవిష్యత్ తరంలోఅత్యున్నత స్థాయిలో కూచిపూడి నృత్యాన్ని ప్రదర్శించి తెలుగుజాతి గౌరవాన్ని తెలుగుజాతి గణనీయతను చాటి చెప్పాలని మనసారా ఆకాంక్షించడమైనది.



# తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో వైద్య ఆరోగ్య శాఖ అవగాహన స్టాల్ సందర్శన



**హన్మకొండ, 2 జూన్ 2026(జై భీమ్ న్యూస్)**

జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల సందర్భంగా వైద్య ఆరోగ్య శాఖ ఏర్పాటు చేసిన అవగాహన స్టాల్‌ను రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార, పౌరసంబంధాల శాఖ మంత్రి తన ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సందర్శించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు, వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్, హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆడపిల్లలను స్వాగతిద్దాం -- లింగ నిర్ధారణ పరీక్షలను వ్యతిరేకిద్దాం అనే అంశంపై కంప్లైంట్ నంబర్లతో రూపొందించిన అవగాహన పోస్టర్‌ను ముఖ్య అతిథులు ఆవిష్కరించారు. ఆడ శిశువుల సంరక్షణ, లింగ సమానత్వం మరియు చట్టవిరుద్ధ లింగ నిర్ధారణ పరీక్షల నిర్మూలనపై ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన అవసరాన్ని వారు పేర్కొన్నారు. హనుమకొండ జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ అప్పయ్య వైద్య ఆరోగ్య శాఖ చేపడుతున్న వివిధ ప్రజారోగ్య కార్యక్రమాలను క్లుప్తంగా వివరించారు. కార్యక్రమంలో డాక్టర్ హైదర్, డెమో అశోక్ రెడ్డి, ఏఓ కోల రాజేష్, హెచ్ఈఓ విప్లవ్ కుమార్, సూపర్వైజర్ బాబు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# కాకతీయ యూనివర్సిటీలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




**హన్మకొండ, 2 జూన్ 2026(జై భీమ్ న్యూస్)**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని కాకతీయ యూనివర్సిటీలో స్వేరో స్టూడెంట్స్ యూనియన్ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ అమరవీరులకు నివాళులర్పించి వారి త్యాగాలను స్మరించుకున్నారు. స్వేరో స్టూడెంట్స్ యూనియన్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు ఎల్తూరి సాయికుమార్ మాట్లాడుతూ, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం విద్యార్థులు, యువత, ఉద్యోగులు, రైతులు, మహిళలు సహా అన్ని వర్గాల ప్రజలు చేసిన త్యాగాలు చిరస్మరణీయమని అన్నారు. ప్రజల ఆకాంక్షలు, ఉద్యమాల ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం ప్రజల ఆత్మగౌరవం, స్వయంపాలన, ప్రాంతీయ అభివృద్ధికి నాంది పలికిందని ఆయన తెలిపారు. తెలంగాణ ఉద్యమ అమరవీరుల ఆశయాలను కొనసాగించడం ప్రతి పౌరుడి బాధ్యత అని అన్నారు. గత కొన్నేళ్లలో తెలంగాణ వ్యవసాయం, సాగునీరు, పారిశ్రామికాభివృద్ధి, విద్య, వైద్యం, సమాచార సాంకేతికత, మౌలిక సదుపాయాల రంగాల్లో గణనీయమైన ప్రగతి సాధించిందని చెప్పారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, భాష, కళలు రాష్ట్ర ప్రత్యేక గుర్తింపుగా నిలిచాయని పేర్కొన్నారు. బతుకమ్మ, బోనాలు వంటి పండుగలు తెలంగాణ ఆత్మను ప్రతిబింబిస్తాయని, ఈ సాంస్కృతిక వారసత్వాన్ని పరిరక్షించుకుంటూ అభివృద్ధి పథంలో ముందుకు సాగాల్సిన అవసరం ఉందని తెలిపారు. తెలంగాణ ప్రజల హక్కులకు భంగం కలిగించే ప్రయత్నాలు జరిగితే ప్రజలు మరో ఉద్యమానికి సిద్ధమయ్యే పరిస్థితులు తలెత్తవచ్చని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్వేరో స్టూడెంట్స్ యూనియన్ నాయకులు, విద్యార్థులు, యువజన ప్రతినిధులు పాల్గొన్నారు.

# మల్లారెడ్డిపల్లిలో వరి బస్తాల చోరీ

**రూ.65 వేల విలువైన 17 బస్తాలు అపహరణ**
**కేసు నమోదు.. దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు**

**హసన్‌పర్తి, జూన్ 2 (జై భీమ్ క్రైమ్ న్యూస్)**



హనుమకొండ జిల్లా హసన్‌పర్తి మండలం మల్లారెడ్డిపల్లి గ్రామంలో వరి బస్తాల చోరీ ఘటన కలకలం రేపింది. గ్రామానికి చెందిన పంజల సరయ్య (80) ఫిర్యాదు మేరకు హసన్‌పర్తి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సరయ్య తన పొలంలో పండించిన వరి ధాన్యాన్ని బస్తాల్లో నింపి గ్రామ శివారులోని పున్నం అయ్యయ్య వ్యవసాయ భూమిలో ఆరబెట్టాడు. మే 29వ తేదీ రాత్రి వరి బస్తాలను కవర్‌తో కప్పి ఉంచి వేరే చోట నిద్రపోయాడు. మరుసటి రోజు ఉదయం వెళ్లి చూడగా 17 వరి బస్తాలు కనిపించకపోవడంతో చోరీ జరిగినట్లు గుర్తించాడు. అదే సమయంలో దివంగత వెంకటయ్య కుమారుడు బయ్య రవికి చెందిన మరో 10 వరి బస్తాలను కూడా గుర్తుతెలియని దుండగులు అపహరించినట్లు సమాచారం. బాధితులు తమ వరి బస్తాల కోసం గ్రామ పరిసర ప్రాంతాల్లో, బంధువుల వద్ద, స్థానికుల సహకారంతో వెతికినా ఎలాంటి ఆచూకీ లభించలేదు. చోరీకి గురైన 17 వరి బస్తాల విలువ సుమారు రూ.65 వేల వరకు ఉంటుందని బాధితుడు ఫిర్యాదులో పేర్కొన్నాడు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన హసన్‌పర్తి పోలీసులు నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. చోరీకి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా
Jai Bheem TV
సామాన్యుడి ఆయుధంగా

# కాకతీయ విశ్వవిద్యాలయ గణితశాస్త్ర విభాగాధిపతిగా డా. సౌజన్య నియామకం



**హన్మకొండ, 2 జూన్ 2026(జై భీమ్ న్యూస్)**

కాకతీయ విశ్వవిద్యాలయం గణితశాస్త్ర విభాగ నూతన అధిపతిగా డా. బి.ఎస్.ఎల్. సౌజన్య నియమితులయ్యారు. ఆమెను రెండేళ్ల కాలపరిమితికి విభాగాధిపతిగా నియమిస్తూ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. డా. సౌజన్య 2013లో కాకతీయ విశ్వవిద్యాలయంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా నియమితులై బోధన, పరిశోధన రంగాల్లో విశిష్ట సేవలందిస్తున్నారు. ఆమె పర్యవేక్షణలో ఇద్దరు పరిశోధకులు పీహెచ్‌డీ పట్టాలు పొందగా, జాతీయ, అంతర్జాతీయ స్థాయి సదస్సుల్లో 15కు పైగా పరిశోధన పత్రాలను సమర్పించారు. అదేవిధంగా ఆమె రచించిన 29కు పైగా పరిశోధన వ్యాసాలు అంతర్జాతీయ ఖ్యాతి గాంచిన జర్నల్స్‌లో ప్రచురితమయ్యాయి. విశ్వవిద్యాలయంలో వివిధ కీలక పరిపాలనా బాధ్యతలను కూడా డా. సౌజన్య సమర్థవంతంగా నిర్వహించారు. యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల పరీక్షల నియంత్రణ అధికారిణిగా, అదనపు పరీక్షల నియంత్రణ అధికారిణిగా, విశ్వవిద్యాలయ మహిళా పీజీ కళాశాల ప్రిన్సిపాల్‌గా, గణితశాస్త్ర విభాగ పాఠ్య ప్రణాళిక సంఘం అధ్యక్షురాలిగా సేవలందించారు. ప్రస్తుతం గణితశాస్త్ర విభాగాధిపతిగా ఉన్న డా. ఆర్. భారవి శర్మ పదవీకాలం పూర్తికావడంతో ఏర్పడిన ఖాళీలో డా. సౌజన్య బాధ్యతలు స్వీకరించనున్నారు. ఆమె నియామకాన్ని విశ్వవిద్యాలయ బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు స్వాగతిస్తూ అభినందనలు తెలిపారు. డా. సౌజన్య నాయకత్వంలో గణితశాస్త్ర విభాగం మరింత అభివృద్ధి చెందుతుందనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

## సిద్దాపూర్‌లో పేకాట స్థావరంపై పోలీసుల దాడి.. ముగ్గురు అరెస్ట్




**హసన్‌పర్తి, 2 జూన్ 2026 (జై భీమ్ క్రైమ్ న్యూస్)**

హనుమకొండ జిల్లా హసన్‌పర్తి మండలం సిద్దాపూర్ గ్రామంలో డబ్బులు పందెంగా పెట్టి పేకాట ఆడుతున్న ముగ్గురు వ్యక్తులను హసన్‌పర్తి పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసుల కథనం ప్రకారం, జూన్ 2వ తేదీ ఉదయం ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఏఎస్ఐ ఆర్. మల్లికార్జున్, పీసీలు ఎం. కర్ణాకర్, ఎ. వెంకటస్వామిలతో కలిసి సిద్దాపూర్ గ్రామ పరిధిలో గస్తీ నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో ముస్కు రాణి ఇంటి ముందు కొందరు వ్యక్తులు డబ్బులు పందెంగా పెట్టి '3 కార్డ్స్ షో' పేకాట ఆడుతున్నట్లు విశ్వసనీయ సమాచారం అందింది. సమాచారం మేరకు ఉదయం 9 గంటల సమయంలో పోలీసులు దాడి నిర్వహించగా ముగ్గురు వ్యక్తులు పేకాట ఆడుతూ కనిపించారు. పోలీసులను గమనించిన వెంటనే వారు అక్కడి నుంచి పారిపోవడానికి ప్రయత్నించగా, పోలీసులు వారిని వెంబడించి పట్టుకున్నారు. పట్టుబడిన వారిని విచారించగా సిద్దాపూర్ గ్రామానికి చెందిన ముస్కు రవి (40), ముస్కు శ్రీనివాస్ (20), ముస్కు కిరణ్ (36)లుగా గుర్తించారు. అనంతరం ఇద్దరు మధ్యవర్తుల సమక్షంలో నిందితుల నుంచి రూ.2,150 నగదు, 52 పేకాట కార్డులను స్వాధీనం చేసుకుని పంచనామా నిర్వహించారు. నిందితులపై కేసు నమోదు చేసి తదుపరి చట్టపరమైన చర్యలు చేపట్టినట్లు హసన్‌పర్తి పోలీసులు తెలిపారు.

## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహణ

**ఇన్స్పెక్టర్ సుంకరి రవి కుమార్**



**కేయూ, 2 జూన్ 2026 (జై భీమ్ క్రైమ్ న్యూస్)**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని కాకతీయ యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ (కేయూసీ)లో మంగళవారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేయూ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ సుంకరి రవికుమార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులకు ఘన నివాళులర్పించారు. పతాకావిష్కరణ అనంతరం నిర్వహించిన సమావేశంలో ఇన్స్పెక్టర్ సుంకరి రవికుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం అనేది అనేక మంది ఉద్యమకారులు, విద్యార్థులు, ప్రజాసంఘాల ప్రతినిధులు, అమరవీరుల సుదీర్ఘ పోరాట ఫలితమని పేర్కొన్నారు. రాష్ట్ర సాధన కోసం తమ ప్రాణాలను అర్పించిన అమరవీరుల త్యాగాలను ఎప్పటికీ మరువరాదని అన్నారు. వారి ఆశయాలకు అనుగుణంగా తెలంగాణను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడం, శాంతిభద్రతల పరిరక్షణలో మరింత సమర్థవంతంగా పనిచేయడం, ప్రజల విశ్వాసాన్ని పొందడం ప్రతి పోలీసు అధికారి, సిబ్బంది బాధ్యత అని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రం విద్య, వైద్యం, వ్యవసాయం, పారిశ్రామిక రంగాల్లో మరింత పురోగతి సాధించాలని ఆకాంక్షిస్తూ రాష్ట్ర ప్రజలకు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు, సిబ్బంది తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం అంకితభావంతో పనిచేయాలని ప్రతిజ్ఞ చేశారు. అనంతరం జాతీయ పతాకానికి వందనం చేసి, తెలంగాణ గీతాన్ని ఆలపించారు. పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని ఉత్సాహంగా జరుపుకున్నారు.

## పవన్ కల్యాణ్ తెలంగాణలో తిరగొద్దని మేం చెప్పడం లేదు: మంత్రి పొన్నం ప్రభాకర్

**పవన్ కల్యాణ్ తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని మంత్రి డిమాండ్**

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని, ఆ తర్వాతే ఇక్కడ సభలు నిర్వహించుకోవాలని తెలంగాణ రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు. పవన్ కల్యాణ్ తెలంగాణలో తిరగడాన్ని మేం ఆపడం లేదని పేర్కొన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం రోజే హైదరాబాద్‌లో సభ పెట్టాలనుకోవడంపై ఆయన తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంగళవారం హైదరాబాద్‌లోని గచ్చిబౌలిలో 'నవ నిర్మాణ సంకల్ప సభ' నిర్వహించాలని పవన్ కల్యాణ్ మొదట భావించారు. అయితే, శాంతిభద్రతల దృష్ట్యా పోలీసులు భారీ సభకు అనుమతి నిరాకరించారు. దీంతో జనసేనాని జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ పరిణామాలపై హుస్నాబాద్‌లో సోమవారం మీడియాతో మాట్లాడిన మంత్రి పొన్నం ప్రభాకర్, పవన్ కల్యాణ్‌పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. "గతంలో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును వ్యతిరేకిస్తూ ఇక్కడి ప్రజల ఆత్మగౌరవాన్ని పవన్ దెబ్బతీశారు. అలాంటి వ్యక్తి, తెలంగాణకు ఎంతో భావోద్వేగమైన ఆవిర్భావ దినోత్సవాన సభ ఎలా పెడతారు?" అని ప్రశ్నించారు. పవన్‌ను 'పెయిడ్ ఆర్టిస్ట్'గా అభివర్ణించిన పొన్నం, ఆయన పర్యటన వెనుక బీజేపీ వంటి ఇతర పార్టీల అజెండా ఏమైనా ఉందా అని అనుమానం వ్యక్తం చేశారు. నాలుగు నెలల క్రితం పవన్ తెలంగాణకు వచ్చినప్పుడు ప్రభుత్వం ఆయనకు ప్రోటోకాల్ ఇచ్చి స్వాగతించిందని గుర్తుచేశారు. ఆయన రాష్ట్రానికి రావడాన్ని ఎవరూ అడ్డుకోరని, కానీ తెలంగాణ ఆత్మగౌరవాన్ని కించపరిచేలా వ్యవహరించవద్దని హెచ్చరించారు.

## మండుటెండకు బలైన బర్రెల కాపరి

**గుండ్ల సింగారంలో విషాదం.. కుటుంబాన్ని ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి**

**హన్మకొండ, 2 జూన్ 2026(జై భీమ్ న్యూస్)**



గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రెండో డివిజన్ గుండ్ల సింగారంలో వడదెబ్బకు గురై ఓ బర్రెల కాపరి మృతి చెందిన విషాద ఘటన చోటుచేసుకుంది. మృతుడు గిన్నారపు చేరాలు (65)గా గుర్తించారు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం, చేరాలు రోజువారీ మాదిరిగానే బర్రెలను మేపేందుకు వెళ్లి మంగళవారం మధ్యాహ్నం మండుటెండలో ఇంటికి తిరిగి వచ్చాడు. ఎండ తీవ్రత కారణంగా అలసటకు గురైన ఆయన కొద్దిసేపటి తర్వాత ఇంట్లో విశ్రాంతి తీసుకునేందుకు పడుకున్నారు. అయితే సాయంత్రం వరకు లేవకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెంది వెంటనే 108 అంబులెన్స్‌లో ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రిలో వైద్యులు పరీక్షించగా, తీవ్రమైన వడదెబ్బ తగలడం వల్లే చేరాలు మృతి చెందినట్లు నిర్ధారించారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మార్చురీకి తరలించి, ప్రక్రియ పూర్తయిన తర్వాత కుటుంబ సభ్యులకు అప్పగించారు. చేరాలు దళిత కుటుంబానికి చెందినవారని, కుటుంబ పోషణకు ప్రధాన ఆధారంగా ఉన్న ఆయన మరణంతో కుటుంబం తీవ్ర దుఃఖంలో మునిగిపోయిందని బంధువులు తెలిపారు. ప్రభుత్వం స్పందించి బాధిత కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయం అందించడంతో పాటు అన్ని విధాలుగా ఆదుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. ఇటీవలి రోజులుగా జిల్లాలో ఉష్ణోగ్రతలు ప్రమాదకర స్థాయికి చేరుకుంటున్న నేపథ్యంలో ప్రజలు అత్యవసరమైతే తప్ప మధ్యాహ్నా వేళల్లో బయటకు వెళ్లవద్దని, తగిన జాగ్రత్తలు పాటించాలని వైద్యులు సూచిస్తున్నారు. గుండ్ల సింగారంలో జరిగిన ఈ ఘటన స్థానికంగా విషాదాన్ని నింపింది.

## పింగిళి ప్రభుత్వ మహిళా కళాశాలలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**హన్మకొండ, 2 జూన్ 2026(జై భీమ్ న్యూస్)**



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పింగిళి ప్రభుత్వ మహిళా కళాశాల (అటానమస్), హనుమకొండలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ లెఫ్టినెంట్ ప్రొఫెసర్ బి. చంద్రమౌళి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి తెలంగాణ ఉద్యమ అమరవీరులకు ఘన నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అమరవీరుల త్యాగఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని పేర్కొన్నారు. తెలంగాణ సాధన కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయులను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. రాష్ట్ర అభివృద్ధిలో యువత, విద్యార్థుల పాత్ర కీలకమని, తెలంగాణ దేశంలోనే అగ్రగామి రాష్ట్రంగా ఎదగడానికి విద్యార్థులు విద్యతో పాటు సామాజిక బాధ్యతను కూడా పెంపొందించుకోవాలని సూచించారు. కళాశాల విద్యా రంగంలో అత్యుత్తమ ఫలితాలు సాధిస్తూ ముందుకు సాగుతోందని పేర్కొన్న ప్రిన్సిపాల్, కళాశాల అభివృద్ధికి కృషి చేస్తున్న బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగి కళాశాలకు, సమాజానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా. జి. సుహాసిని, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డా. డి. సురేశ్ బాబు, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు. దేశభక్తి గీతాలు, తెలంగాణ సంస్కృతి, చరిత్రను ప్రతిబింబించే కార్యక్రమాలతో వేడుకలు ఉత్సాహభరితంగా సాగాయి. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని కళాశాల ప్రాంగణం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది.



## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం తెలంగాణ ప్రజల చిరకాల స్వప్నం నెరవేరిన రోజు

**తెలంగాణ సాధనలో కేసీఆర్ పాత్ర చారిత్రాత్మకం : మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్**





**హన్మకొండ, 2 జూన్ 2026(జై భీమ్ న్యూస్)**

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం తెలంగాణ ప్రజల 60 ఏళ్ల కల సాకారమైన చారిత్రాత్మక రోజని ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. మంగళవారం బాలసముద్రంలోని భారత రాష్ట్ర సమితి పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ 14 ఏళ్ల పాటు సుదీర్ఘ పోరాటం చేశారని, మహాత్మా గాంధీ చూపిన శాంతియుత మార్గంలో ఉద్యమాన్ని నడిపించి తెలంగాణను సాధించారని పేర్కొన్నారు. దేశంలోని వివిధ రాజకీయ పార్టీలను ఒప్పించి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కృషి చేసిన గొప్ప నాయకుడు కేసీఆర్ అని కొనియాడారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత పదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించి దేశంలోనే అగ్రగామి రాష్ట్రంగా నిలిపారని తెలిపారు. కాళేశ్వరం వంటి ప్రపంచ ప్రఖ్యాత సాగునీటి ప్రాజెక్టును నిర్మించి వ్యవసాయ రంగానికి కొత్త ఊపునిచ్చారని అన్నారు. ఉద్యమ సమయంలో ప్రధానంగా ప్రస్తావించిన నీళ్లు, నిధులు, నియామకాల అంశాల్లో తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేర్చిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఆరు గ్యారంటీలు, అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని, అయితే రెండున్నరేళ్ల కాలంలో అన్ని వర్గాల ప్రజలు నిరాశకు గురయ్యారని విమర్శించారు. తెలంగాణ ప్రజలకు జరుగుతున్న అన్యాయాలపై బీఆర్ఎస్ పార్టీ ప్రజల పక్షాన పోరాటం కొనసాగిస్తుందని, కేసీఆర్‌ను మరోసారి తెలంగాణ ముఖ్యమంత్రిగా చేసే దిశగా కృషి చేస్తామని స్పష్టం చేశారు. అంతకుముందు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాల్లో భాగంగా నాయకులు తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెలంగాణ అమరవీరులను స్మరించుకుంటూ ఘన నివాళులు అర్పించారు. అనంతరం తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి, భారతరత్న, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తదనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. బీఆర్ఎస్ పార్టీ జెండాను ఎగురవేసి తెలంగాణ రాష్ట్ర గీతాన్ని ఆలపించారు. మలిదశ తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్‌తో కలిసి జైలు జీవితం గడిపిన ఉద్యమకారుడు డోకుపర్తి సుబ్బారావును శాలువాతో సత్కరించి జ్ఞాపిక అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, తెలంగాణ ఉద్యమకారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# క్యూబా ప్రజలకు సంఘీభావం ప్రకటించిన ఏఐవైఎఫ్

**అంతర్జాతీయ వేదికపై మాట్లాడిన డా. సయ్యద్ వలీ ఉల్లా ఖాద్రి**

**హైద్రాబాద్, 2 జూన్ 2026(జై భీమ్ న్యూస్)**

ఆల్ ఇండియా యూత్ ఫెడరేషన్ (ఏఐవైఎఫ్) జాతీయ కార్యదర్శి, అంతర్జాతీయ వ్యవహారాల కమిటీ సభ్యుడు డా. సయ్యద్ వలీ ఉల్లా ఖాద్రి క్యూబా ప్రజలకు సంఘీభావం ప్రకటించారు. యంగ్ కమ్యూనిస్ట్ లీగ్ అఫ్ క్యూబ ఆధ్వర్యంలో నిర్వహించిన “రౌల్ ఈజ్ క్యూబా” అంతర్జాతీయ వర్చువల్ యువజన ఫోరంలో ఆన్‌లైన్ ద్వారా పాల్గొని ఆయన ఈ మేరకు తన అభిప్రాయాలను వెల్లడించారు. రౌల్ కాస్ట్రో రుజ్ 95వ జన్మదినాన్ని పురస్కరించుకుని నిర్వహించిన ఈ వర్చువల్ సమావేశంలో ప్రపంచంలోని పలు దేశాలకు చెందిన యువజన ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాల్గొన్న ప్రతినిధులు క్యూబా ప్రజలతో తమ సంఘీభావాన్ని ప్రకటిస్తూ, రౌల్ కాస్ట్రో రుజ్‌పై అమెరికా ప్రభుత్వం చేస్తున్న నిరాధార ఆరోపణలను ఖండించారు. అలాగే క్యూబాపై కొనసాగుతున్న సామ్రాజ్యవాద దుష్ప్రచారాలను తీవ్రంగా వ్యతిరేకించారు. సమావేశంలో మాట్లాడిన డా. సయ్యద్ వలీ ఉల్లా ఖాద్రి, భారత యువత మరియు ఏఐవైఎఫ్ ఎల్లప్పుడూ క్యూబా ప్రజల పక్షాన నిలుస్తాయని స్పష్టం చేశారు. రౌల్ కాస్ట్రో రుజ్ నిజాయితీ, దేశభక్తి, నిబద్ధత, విప్లవ స్ఫూర్తికి ప్రతీకగా నిలిచారని కొనియాడారు. ఆర్థిక దిగ్బంధనం, ఇంధన ఆంక్షలు, రాజకీయ బెదిరింపులు, తప్పుడు ఆరోపణలు క్యూబా ప్రజల సంకల్పాన్ని దెబ్బతీయలేవని ఆయన అన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రగతిశీల యువత క్యూబా స్వాతంత్ర్యం, సార్వభౌమాధికారం, శాంతి పరిరక్షణ కోసం తమ మద్దతును కొనసాగిస్తుందని పేర్కొన్నారు. ఈ సమావేశం ద్వారా క్యూబా ప్రజల పట్ల అంతర్జాతీయ యువజన సంఘీభావం మరింత బలపడిందని నిర్వాహకులు తెలిపారు. డా. సయ్యద్ వలీ ఉల్లా ఖాద్రి పాల్గొనడం భారత యువజన ఉద్యమాల అంతర్జాతీయ ఐక్యతకు నిదర్శనంగా నిలిచిందని ఏఐవైఎఫ్ నాయకులు పేర్కొన్నారు.




# అన్ని రంగాల్లో ముందుకు సాగుతున్న కాకతీయ విశ్వవిద్యాలయం

**తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో వైస్ ఛాన్సలర్ ఆచార్య కె. ప్రతాప్ రెడ్డి**




**హన్మకొండ, 2 జూన్ 2026(జై భీమ్ న్యూస్)**

కాకతీయ విశ్వవిద్యాలయం విద్యా, పరిశోధన, పరిపాలనా రంగాల్లో గణనీయమైన పురోగతి సాధిస్తూ అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని వైస్ ఛాన్సలర్ ఆచార్య కె. ప్రతాప్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని విశ్వవిద్యాలయ పరిపాలన భవన ప్రాంగణంలో నిర్వహించిన వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమానికి రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో మాట్లాడిన వైస్ ఛాన్సలర్, విద్యార్థుల సంక్షేమం, నాణ్యమైన విద్యా బోధన, మౌలిక వసతుల అభివృద్ధికి విశ్వవిద్యాలయం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. విశ్వవిద్యాలయ స్వర్ణోత్సవాల నేపథ్యంలో విస్తృత స్థాయిలో అభివృద్ధి కార్యక్రమాలకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు వెల్లడించారు. పరిపాలనలో పారదర్శకత, జవాబుదారీతనాన్ని పెంపొందించే లక్ష్యంతో ఫేస్ రికగ్నిషన్ ఆధారిత హాజరు విధానాన్ని అమలు చేసినట్లు తెలిపారు. పరీక్షల నిర్వహణలో ఆన్‌స్క్రీన్ మూల్యాంకన విధానాన్ని ప్రవేశపెట్టి ఆధునికీకరణ దిశగా అడుగులు వేస్తున్నామని చెప్పారు. రూసా నిధులను సమర్థవంతంగా వినియోగించుకోవడంతో పాటు అధ్యాపకులకు సీఏఎస్ ప్రమోషన్లు, బోధనేతర సిబ్బందికి పదోన్నతులు కల్పించినట్లు పేర్కొన్నారు. అన్ని విభాగాల్లో ఈ-ఆఫీస్ విధానాన్ని అమలు చేస్తున్నామని, ఆగస్టు నాటికి విశ్వవిద్యాలయం పూర్తిస్థాయిలో డిజిటల్ పరిపాలన వ్యవస్థలోకి మారుతుందని తెలిపారు. పరీక్షల విభాగాన్ని పూర్తిగా డిజిటలైజ్ చేసి విద్యార్థి కేంద్రిత పరిపాలనకు పెద్దపీట వేస్తున్నామని చెప్పారు. తెలంగాణ ప్రభుత్వ ప్రతిష్ఠాత్మక కార్యక్రమమైన “ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక” అమలులో కాకతీయ విశ్వవిద్యాలయం కీలక పాత్ర పోషించిందని పేర్కొన్నారు. అనంతరం విద్యా వారోత్సవాల సందర్భంగా జాతీయ స్థాయి అర్హత పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన చివరి సంవత్సరం, చివరి సెమిస్టర్ విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాలక మండలి సభ్యులు ఆచార్య బి. సురేష్ లాల్, డాక్టర్ బి. రమ, డాక్టర్ ఎన్. సుదర్శన్, ఎం. బాలు చౌహాన్, కె. అనిత రెడ్డి, ఓఎస్డీ ఆచార్య బి. వెంకట్రామరెడ్డి, వివిధ కళాశాలల ప్రిన్సిపాళ్లు, విభాగాధిపతులు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమానికి ప్రజాసంబంధాల అధికారి డాక్టర్ పృథ్వీరాజు వల్లాల సమన్వయకర్తగా వ్యవహరించారు.

# గ్రామాభివృద్ధికి మద్యం అడ్డంకి..

**బెల్ట్ షాపుల నిషేధానికి జయగిరి తీర్మానం**
**గ్రామసభలో ఏకగ్రీవ నిర్ణయం**




**హసన్‌పర్తి, 2 జూన్ 2026(జై భీమ్ న్యూస్)**

గ్రామాభివృద్ధికి, కుటుంబాల సంక్షేమానికి మద్యం ప్రధాన అడ్డంకిగా మారుతోందని భావించిన జయగిరి గ్రామ ప్రజలు బెల్ట్ షాపుల నిషేధానికి ఏకగ్రీవంగా తీర్మానించారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని హసన్‌పర్తి మండలం జయగిరి గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో ఈ నిర్ణయం తీసుకున్నారు. గ్రామ సర్పంచ్ తాళ్లపల్లి వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన సమావేశానికి మండల విద్యాధికారి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అంతకుముందు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి తెలంగాణ అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడిన మండల విద్యాధికారి శ్రీనివాస్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి అన్ని విధాలా సహకరిస్తానని హామీ ఇచ్చారు. పూర్వ ప్రాథమిక విద్యను అందుబాటులోకి తీసుకురావడానికి అనుమతులు మంజూరయ్యాయని, ఒక ఆయా, ఒక ఇన్‌స్ట్రక్టర్‌ను నియమించనున్నట్లు తెలిపారు. ఇందుకోసం తొలి ఏడాదికి రూ. లక్ష నిధులు కేటాయించనున్నట్లు వెల్లడించారు. అనంతరం గ్రామ సర్పంచ్ తాళ్లపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని అన్నారు. గ్రామంలో మద్యం బెల్ట్ షాపుల నిర్వహణ వల్ల కుటుంబాలు ఆర్థికంగా నష్టపోతున్నాయని, యువత చెడు అలవాట్లకు బానిసవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు ప్రజల సహకారంతో బెల్ట్ షాపుల నిర్మూలనకు కృషి చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా మహిళా సంఘాల ప్రతినిధులు గ్రామంలో విచ్చలవిడిగా సాగుతున్న మద్యం విక్రయాలను అరికట్టాలని గ్రామసభ దృష్టికి తీసుకువచ్చారు. బెల్ట్ షాపుల వల్ల కుటుంబాల్లో కలహాలు పెరుగుతున్నాయని, మహిళలు, పిల్లలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. దీనిపై చర్చించిన గ్రామపంచాయతీ సభ్యులు, గ్రామస్తులు మహిళా సంఘాల ప్రతిపాదనకు మద్దతు తెలుపుతూ గ్రామంలో బెల్ట్ షాపులను అనుమతించరాదని ఏకగ్రీవంగా తీర్మానించారు. గ్రామంలో మద్యం విక్రయాల నియంత్రణ ద్వారా కుటుంబాల్లో శాంతి, ఆర్థిక స్థిరత్వం పెరుగుతుందని, యువత మంచి మార్గంలో పయనించే అవకాశాలు మెరుగుపడతాయని గ్రామ పెద్దలు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వార్డు సభ్యులు, మహిళా సంఘాల ప్రతినిధులు, గ్రామస్తులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మాజీ సీఐడీ చీఫ్‌పై రఘురామకృష్ణరాజు తీవ్ర ఆగ్రహం.. కారణం ఇదే!

**విజయవాడ, జై భీమ్ న్యూస్**

సీఐడీ మాజీ చీఫ్, సీనియర్ ఐపీఎస్ అధికారి పీవీ సునీల్ కుమార్‌పై ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. భీమవరంలో జరిగిన ఒక సమావేశంలో సునీల్ కుమార్ చేసిన వ్యాఖ్యలపై పోలీసులు తక్షణమే విచారణ చేపట్టాలని అన్నారు. తానే స్వయంగా 4,000 ఎస్సీ, ఎస్టీ కేసులపై ఛార్జిషీటు వేయించానని సునీల్ కుమార్ మాట్లాడటంపై రఘురామ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. సీబీ సీఐడీకి, సాధారణ ఎస్సీ-ఎస్టీ అట్రాసిటీ కేసులకు ఎలాంటి సంబంధం ఉండదని... అత్యంత సంచలనమైన కేసులు ఉంటే తప్ప, సీఐడీ పరిధిలోకి 200 కేసులకు మించి తీసుకోవడానికి వీల్లేదని ఆయన స్పష్టం చేశారు. అలాంటిది 4,000 కేసుల్లో ఛార్జిషీటు వేయించానని సునీల్ కుమార్ బరితెగించి మాట్లాడటం చూస్తుంటే, గతంలో జరిగిన తన కస్టోడియల్ టార్చర్ కేసులో ఆయన పాత్ర ఉందనే విషయం క్లియర్‌గా అర్థమవుతోందని రఘురామకృష్ణరాజు విమర్శించారు. అసలు ఛార్జిషీట్లు వేయించడంలో ఆయనకున్న సంబంధం ఏంటో పోలీసులు తేల్చాలన్నారు.

# దేశానికే ఆదర్శంగా తెలంగాణ ఆర్టీసీ

**ఎలక్ట్రిక్ బస్సుల నిర్వహణలో ముందంజ - ఎండీ వై. నాగిరెడ్డి**
**బస్‌భవన్‌లో ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు**

**హైద్రాబాద్, 2 జూన్ 2026(జై భీమ్ న్యూస్)**

దేశంలోనే మొట్టమొదటిసారిగా ఎలక్ట్రిక్ బస్సులను విజయవంతంగా నడుపుతూ తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ఆర్టీసీ) అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిందని సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ వై. నాగిరెడ్డి తెలిపారు. తెలంగాణ రాష్ట్ర 12వ అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని బస్‌భవన్‌లో మంగళవారం ఘనంగా నిర్వహించిన వేడుకల్లో ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులను స్మరించుకుంటూ ఘన నివాళులర్పించిన నాగిరెడ్డి, తెలంగాణ జెండా కోట్లాది మంది ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీక అని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అద్భుత ప్రగతి సాధించగా, అందులో తెలంగాణ ఆర్టీసీ కూడా కీలక భాగస్వామిగా నిలిచిందన్నారు. ఒకప్పుడు అనేక సవాళ్లను ఎదుర్కొన్న ఆర్టీసీ, నేడు దేశంలోనే ప్రజా రవాణా రంగానికి రోల్ మోడల్‌గా నిలవడం వెనుక ఉద్యోగుల క్రమశిక్షణ, కృషి, నిబద్ధత కారణమని కొనియాడారు. ముఖ్యంగా తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న ‘మహాలక్ష్మి’ ఉచిత బస్సు ప్రయాణ పథకం సంస్థ చరిత్రలో మైలురాయిగా నిలిచిందన్నారు. ఈ పథకం ద్వారా కోట్లాది మంది మహిళలు, విద్యార్థినులు, ట్రాన్స్‌జెండర్లు ఉచితంగా, సురక్షితంగా ప్రయాణిస్తున్నారని తెలిపారు. మహిళల ఆర్థిక, సామాజిక సాధికారతకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్న ఆయన, మహిళా సంఘాలకు బస్సులను కేటాయించడం ద్వారా వారి ఆర్థిక స్థితి మరింత బలోపేతం అవుతోందని అన్నారు. మహాలక్ష్మి పథకం కింద ఇప్పటికే 10 వేల కోట్ల ఉచిత మహిళా ప్రయాణాలు నమోదై కొత్త రికార్డు సృష్టించినట్లు వెల్లడించారు. పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా భారీ ఎత్తున ఆధునిక ఎలక్ట్రిక్ బస్సులను అందుబాటులోకి తీసుకువచ్చామని, డిజిటల్ చెల్లింపులు, లైవ్ బస్ ట్రాకింగ్ వంటి సాంకేతిక సదుపాయాలను విజయవంతంగా అమలు చేస్తున్నామని చెప్పారు. దేశంలోనే తొలిసారిగా ఎలక్ట్రిక్ బస్సులను సమర్థవంతంగా నడుపుతూ తెలంగాణ ఆర్టీసీ ప్రత్యేక గుర్తింపు పొందిందని తెలిపారు. బస్సుల్లో ప్రయాణికుల రద్దీ పెరిగినప్పటికీ డ్రైవర్లు, కండక్టర్లు, క్షేత్రస్థాయి సిబ్బంది అంకితభావంతో సేవలు అందిస్తున్నారని ప్రశంసించారు. సంస్థ అభివృద్ధితో పాటు కార్మికుల సంక్షేమానికి కూడా యాజమాన్యం పూర్తి ప్రాధాన్యత ఇస్తోందని, ఉద్యోగుల శ్రేయస్సుకు ఎలాంటి లోటు రానివ్వబోమని హామీ ఇచ్చారు. ప్రయాణికుల భద్రతే మన ప్రథమ కర్తవ్యం అని పేర్కొన్న నాగిరెడ్డి, ప్రతి ప్రయాణికుడిని కుటుంబ సభ్యుడిగా భావించి మర్యాదపూర్వకంగా సేవలు అందించాలని సిబ్బందికి సూచించారు. తెలంగాణ ప్రజల విశ్వాసాన్ని మరింత పెంచుతూ సంస్థను దేశంలోనే నంబర్ వన్ ప్రజా రవాణా సంస్థగా నిలబెట్టేందుకు అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సిహెచ్. వెంకన్న, ఫైనాన్షియల్ అడ్వైజర్ విజయ పుష్ప, సీటీఎం శ్రీధర్, సీపీఎం ఉషాదేవి, సీటీఎం ట్రాఫిక్ శ్రీదేవి, కవిత, ప్రభులత తదితర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# వరంగల్ పోలీస్ కమిషనరేట్‌లో ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు





**వరంగల్, 2 జూన్ 2026(జై భీమ్ న్యూస్)**

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన కార్యక్రమంలో అదనపు డీసీపీ రవి ముఖ్య అతిథిగా పాల్గొని పోలీస్ కమిషనరేట్ కార్యాలయ ప్రాంగణంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర సాధన కోసం పోరాడిన అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ వారికి ఘన నివాళులర్పించారు. తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తూ ముందుకు సాగుతుండగా, ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసు శాఖ కీలక పాత్ర పోషిస్తోందని ఈ సందర్భంగా అధికారులు పేర్కొన్నారు. కార్యక్రమం అనంతరం అధికారులు, పోలీసు సిబ్బంది, చిన్నారులకు మిఠాయిలు పంపిణీ చేసి వేడుకలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కమిషనరేట్ కార్యాలయంలో దేశభక్తి వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో ఏఆర్ అదనపు డీసీపీ సురేష్, ఏసీపీలు నాగయ్య, డేవిడ్ రాజు, పరిపాలనాధికారి సంపత్ కుమార్, ఇన్‌స్పెక్టర్లు, ఆర్ఐలు, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది, పరిపాలనా సిబ్బంది పాల్గొన్నారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా
Jai Bheem TV
సామాన్యుడి ఆయుధంగా

## రెడ్ క్రాస్ సొసైటీలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

**విశిష్ట సేవలందించిన సిబ్బందికి ప్రశంసా పత్రాల ప్రదానం**




**హన్మకొండ, 2 జూన్ 2026(జై భీమ్ న్యూస్)**

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ హనుమకొండ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్, రెడ్ క్రాస్ సొసైటీ ఉపాధ్యక్షులు ఎన్. రవి రెడ్ క్రాస్ కార్యాలయ ఆవరణలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఎన్. రవి, తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతూ దేశానికి ఆదర్శంగా నిలుస్తోందని అన్నారు. సమాజ సేవలో రెడ్ క్రాస్ సొసైటీ అందిస్తున్న సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్యం, సంక్షేమం కోసం రెడ్ క్రాస్ సిబ్బంది అంకితభావంతో పనిచేస్తున్నారని కొనియాడారు. అనంతరం రెడ్ క్రాస్ సేవల్లో విశేష కృషి చేసిన సిబ్బందిని సన్మానించి ప్రశంసా పత్రాలను అందజేశారు. ల్యాబ్ టెక్నీషియన్ ఆనంద్ కుమార్, ఫార్మసిస్టులు శీతల్, ఉపేందర్, చైల్డ్ కేర్ ఇన్‌స్టిట్యూషన్‌కు చెందిన శిరీషలకు జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి, రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్ పి. విజయచందర్ రెడ్డి, పాలకవర్గ సభ్యుల చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ మేన శ్రీను, రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ డాక్టర్ పి. విజయచందర్ రెడ్డి, రాష్ట్ర పాలకవర్గ సభ్యులు ఈ.వి. శ్రీనివాస్ రావు, జిల్లా పాలకవర్గ సభ్యులు పొట్లపల్లి శ్రీనివాస్ రావు, శాశ్వత సభ్యులు బొల్లం శివ, మధు, జి. రవి, రెడ్ క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల అలయ్-బలయ్‌లో ప్రొఫెసర్ కూరపాటి వెంకట్ నారాయణకు ఘన సన్మానం



**హైద్రాబాద్, 2 జూన్ 2026(జై భీమ్ న్యూస్)**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని హైదరాబాద్‌లో నిర్వహించిన తెలంగాణ తొలి దశ, మలిదశ ఉద్యమకారుల అలయ్--బలయ్ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ తెలుగు అకాడమీ చైర్మన్ ప్రొఫెసర్ కూరపాటి వెంకట్ నారాయణను ఉద్యమకారులు ఘనంగా సన్మానించారు. బండారి విజయలక్ష్మి ఆధ్వర్యంలో సుందరయ్య భవన్‌లో నిర్వహించిన ఈ సమావేశంలో ఎంపీ ఈటెల రాజేందర్, ఎంపీ బైరి విశ్వేశ్వర్ రెడ్డి, మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, మాజీ గవర్నర్ సీహెచ్ విద్యాసాగర్ రావు, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం తదితర ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు నేతలు, ఉద్యమకారులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తొలి దశ, మలిదశ ఉద్యమాల్లో జరిగిన పోరాటాలను స్మరించుకున్నారు. ఉద్యమ సమయంలో విద్యార్థులు, యువకులు, కవులు, కళాకారులు, గాయకులు, మేధావులు చేసిన త్యాగాలు, పోరాటాల ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని పేర్కొన్నారు. తెలంగాణ సాధనతో ఉద్యమ లక్ష్యం నెరవేరిందని, ఇప్పుడు రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం అందరూ కలిసికట్టుగా పనిచేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. తెలంగాణ సంస్కృతి, భాష, సాహిత్య పరిరక్షణలో విశేష కృషి చేస్తున్న ప్రొఫెసర్ కూరపాటి వెంకట్ నారాయణ సేవలను కొనియాడుతూ ఆయనకు ఘన సన్మానం నిర్వహించారు. అలయ్--బలయ్ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు, కవులు, కళాకారులు, మేధావులు, వివిధ ప్రజాసంఘాల ప్రతినిధులు పాల్గొని తెలంగాణ ఉద్యమ జ్ఞాపకాలను పంచుకున్నారు. కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో సాగింది.

## కేయూ సైకాలజీ విద్యార్థినులకు జాతీయ స్థాయి అర్హత


**మాళవిక, నిఖితలను సత్కరించిన వీసీ**

**హన్మకొండ, జూన్ 2 (జై భీమ్ న్యూస్)**



కాకతీయ విశ్వవిద్యాలయం సైకాలజీ విభాగానికి చెందిన విద్యార్థినులు మాళవిక, నిఖిత జాతీయ స్థాయి అర్హత పరీక్షలో విజయం సాధించి విశ్వవిద్యాలయానికి కీర్తి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ఆచార్య కె. ప్రతాప్ రెడ్డి వారిని అభినందించి ప్రశంసాపత్రాలు (సర్టిఫికేట్ ఆఫ్ అప్రిసియేషన్) అందజేశారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమంలో భాగంగా ఈ సత్కార కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజాపాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా మే 14న నిర్వహించిన విద్యా వారోత్సవాలు కార్యక్రమంలో జాతీయ స్థాయి అర్హత పరీక్షల్లో విజయం సాధించిన చివరి సంవత్సరం, చివరి సెమిస్టర్ విద్యార్థులను ప్రత్యేకంగా సన్మానించాలని తీసుకున్న నిర్ణయం మేరకు ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మాళవిక, నిఖితలతో పాటు వివిధ విభాగాలకు చెందిన జాతీయ స్థాయి అర్హత పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన పలువురు విద్యార్థులకు కూడా ప్రశంసాపత్రాలు అందజేశారు. విద్యార్థులు విద్యా, పరిశోధన రంగాల్లో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వైస్ ఛాన్సలర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం, సైకాలజీ విభాగాధిపతి ఆచార్య ఆర్. మల్లికార్జున రెడ్డి, ఆచార్య జి. రామేశ్వరం, డాక్టర్ బి. రమ, డాక్టర్ సంపత్ రెడ్డి తదితర అధ్యాపకులు పాల్గొన్నారు.

# గ్రామసభల ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి





**జూన్ 4, 6, 8, 10 తేదీల్లో రాష్ట్రవ్యాప్తంగా గ్రామ, వార్డు సభలు**

**జిల్లా కలెక్టర్లతో సీఎస్ కె. రామకృష్ణారావు వీడియో కాన్ఫరెన్స్**

**వరంగల్, 2 జూన్ 2026(జై భీమ్ న్యూస్)**

తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను గ్రామసభల ద్వారా ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు అధికారులను ఆదేశించారు. ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నిర్వహించనున్న గ్రామసభలను విజయవంతం చేయడంపై హైదరాబాద్ నుంచి జిల్లా కలెక్టర్లతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో డీజీపీ సి.వి. ఆనంద్, వ్యవసాయ శాఖ కార్యదర్శి కె. సురేంద్ర మోహన్, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ దివ్య తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. వరంగల్ జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్లు జి. సంధ్యారాణి, వై.వి. గణేష్‌తో పాటు ఇతర అధికారులు వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎస్ కె. రామకృష్ణారావు మాట్లాడుతూ, ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం చివరి దశకు చేరుకుందని, ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ముగింపు వేడుకలను ఘనంగా నిర్వహించాలని సూచించారు. జూన్ 4, 6, 8, 10 తేదీల్లో రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రామాలు, మున్సిపల్ వార్డులు, కార్పొరేషన్ డివిజన్లలో గ్రామ, వార్డు సభలు నిర్వహించాలని ఆదేశించారు. గ్రామసభల్లో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని, ఎస్ఐఆర్ కార్యక్రమం, సాగునీటి పనులు, కాలువల అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ చర్యలపై వివరించాలని సూచించారు. ధాన్యం కొనుగోళ్లపై జరుగుతున్న వ్యతిరేక ప్రచారాన్ని సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని పేర్కొన్నారు. ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి ఎరువుల కొరత లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, నానో యూరియా వినియోగాన్ని ప్రోత్సహించాలని, నకిలీ విత్తనాల నియంత్రణకు కఠిన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రతి జిల్లాలో విపత్తు నిర్వహణ ప్రణాళిక సిద్ధం చేయాలని కూడా సూచించారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ దివ్య మాట్లాడుతూ, వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని గ్రామాల్లో మురుగు కాల్వల శు భ్రత, తాగునీటి పరిరక్షణ, మొక్కల పెంపకం, నీటి సంరక్షణ, సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ అంశాలపై గ్రామసభల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. వ్యవసాయ శాఖ కార్యదర్శి కె. సురేంద్ర మోహన్ మాట్లాడుతూ, ఈ ఏడాది రాష్ట్రంలోని 21 జిల్లాల్లో లోటు వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని తెలిపారు. వరి సాగు విస్తీర్ణాన్ని తగ్గించి కందులు, జొన్నలు, ఉలవలు, మొక్కజొన్న, శనగలు, మినుములు, పెసర్లు, ఆయిల్‌పామ్, కూరగాయలు, పండ్ల తోటల సాగు వైపు రైతులను ప్రోత్సహించాలని సూచించారు. డీజీపీ సి.వి. ఆనంద్ మాట్లాడుతూ, గ్రామసభల నిర్వహణలో పోలీసు శాఖ అన్ని శాఖలతో సమన్వయంగా పనిచేయాలని తెలిపారు. మహిళల భద్రత, డ్రగ్స్ నియంత్రణ, రోడ్డు భద్రతపై గ్రామసభల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. వర్షాభావం, వరదలు వంటి విపత్తులను ఎదుర్కొనేందుకు జిల్లాలు ముందస్తు సన్నద్ధతతో ఉండాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్, జడ్పీ సీఈవో రాంరెడ్డి, డీఆర్‌డీఓ నాగ పద్మజ, జిల్లా పంచాయతీ అధికారి కల్పనతో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## పతకాలు అందుకున్న పోలీసు అధికారులను అభినందించిన సీపీ సన్‌ప్రీత్ సింగ్



**వరంగల్, 2 జూన్ 2026(జై భీమ్ క్రైమ్ న్యూస్)**

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరేడ్ మైదానంలో నిర్వహించిన కార్యక్రమంలో మహోన్నత సేవా పతకం, ఉత్తమ సేవా పతకం, సేవా పతకాలను అందుకున్న పోలీసు అధికారులను వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ అభినందించారు. తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా పతకాలు అందుకున్న అధికారులను మంగళవారం సీపీ తన కార్యాలయంలో ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధి నిర్వహణలో నిజాయితీ, అంకితభావం, క్రమశిక్షణతో పనిచేసే పోలీసు అధికారులకు శాఖాపరమైన గుర్తింపుతో పాటు ప్రభుత్వ స్థాయిలో కూడా గౌరవం దక్కుతుందని పేర్కొన్నారు. పతకాలు అందుకున్న అధికారులు ఇదే స్ఫూర్తితో మరింత సమర్థవంతంగా విధులు నిర్వహించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా టాస్క్‌ఫోర్స్ ఏసీపీ మధుసూదన్ మహోన్నత సేవా పతకాన్ని అందుకోగా, క్రైమ్ ఏసీపీ సదయ్య, ఎస్ఐ వేణుగోపాల్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ రమేష్ ఉత్తమ సేవా పతకాలను అందుకున్నారు. అలాగే ఎస్ఐ కనకచంద్రం, ఏఎస్ఐలు జయదేవ్, పాపయ్య, చేరాలు, అర్జున్, శ్యాంసుందర్, హెడ్ కానిస్టేబుళ్లు అమీర్ పాషా, నర్సింగరావు, స్వర్ణలత సేవా పతకాలను అందుకున్నారు. పతకాలు అందుకున్న అధికారుల సేవలను కొనియాడిన సీపీ సన్‌ప్రీత్ సింగ్, ప్రజలకు నాణ్యమైన సేవలు అందిస్తూ పోలీస్ శాఖ ప్రతిష్ఠను మరింత పెంచాలని సూచించారు. ఈ సందర్భంగా సహచర అధికారులు పతక గ్రహీతలను అభినందించారు.

## ఓట్ల గల్లంతుపై మీడియా దృష్టి పెట్టాలి: భట్టి విక్రమార్క


**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియపై మీడియా ప్రత్యేక దృష్టి పెట్టాలని, అర్హులైన వారి ఓట్లు గల్లంతు కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని తెలంగాణ ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ ఈ 'ఎస్ఐఆర్ మ్యాపింగ్' అంశాన్ని సీరియస్‌గా తీసుకోవాలని ఆయన కోరారు. సచివాలయంలో జరిగిన తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకల అనంతరం ఆయన మీడియాతో చిట్‌చాట్‌గా మాట్లాడారు. ఈ సందర్భంగా రాష్ట్ర రాజకీయాలపై ఆయన కొన్ని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి అసలు ప్రత్యర్థులే లేరని భట్టి విక్రమార్క ధీమా వ్యక్తం చేశారు. కేంద్రంలోని బీజేపీ తీరును తప్పుబడుతూ.. "భారతీయ జనతా పార్టీ పక్కా రైతు వ్యతిరేక పార్టీ" అని ఆయన దుయ్యబట్టారు. ప్రజల కోసం నిరంతరం పనిచేసే ప్రభుత్వాలకు, పార్టీలకు ప్రత్యేకంగా ప్రచారం అవసరం లేదని.. తాము చేసిన పనులే మాట్లాడతాయని చెప్పారు. ఇప్పటికే జరిగిన అసెంబ్లీ, లోక్‌సభ, మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తన సత్తా ఏంటో నిరూపించుకుందని ఆయన గుర్తుచేశారు. ఇదే క్రమంలో అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్న జిల్లా పరిషత్ ఎన్నికల నిర్వహణపై ప్రభుత్వం త్వరలోనే ఒక స్పష్టమైన నిర్ణయం తీసుకుంటుందని భట్టి విక్రమార్క వెల్లడించారు.

## ఏఆర్ఐ ఛాంబర్‌లో జూనియర్ అసిస్టెంట్ కూర్చోవడంపై చర్చనీయాంశం

**అధికారిక కుర్చీలో ఉద్యోగి.. కార్యాలయ మర్యాదలపై ప్రశ్నలు**

**వాస్తవ పరిస్థితులపై స్పష్టత ఇవ్వాలని ఉన్నతాధికారులను కోరుతున్న స్థానికులు**




**హన్మకొండ జిల్లా, జూన్ 2 (జై భీమ్ న్యూస్)**

జిల్లా కేంద్రానికి సమీపంలోని ఓ మండల రెవెన్యూ కార్యాలయంలో ఏఆర్ఐకి కేటాయించిన ఛాంబర్‌లో జూనియర్ అసిస్టెంట్ కూర్చొని ఫోన్‌లో మాట్లాడుతున్న ఘటన స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. ఈ వ్యవహారం ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారిక హోదాలు, కార్యాలయ క్రమశిక్షణ, మర్యాదలపై మరోసారి చర్చకు దారితీసింది. స్థానికంగా అందిన సమాచారం మేరకు ఏఆర్ఐకు కేటాయించిన ఛాంబర్‌లో జూనియర్ అసిస్టెంట్ అధికారిక కుర్చీలో కూర్చొని ఫోన్‌లో మాట్లాడుతున్నట్లు కొందరు గమనించినట్లు తెలుస్తోంది. దీనికి సంబంధించిన ఫోటోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ కావడంతో ఈ అంశం చర్చనీయాంశంగా మారింది. ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రతి అధికారి, ఉద్యోగికి వారి హోదా, విధులకు అనుగుణంగా ప్రత్యేక గదులు, సీట్లు కేటాయిస్తారు. అధికారులు అందుబాటులో లేని సమయంలో కార్యాలయ అవసరాల కోసం ఇతర సిబ్బంది వారి గదుల్లో పనిచేయడం సాధారణమే అయినప్పటికీ, అధికారిక కుర్చీల వినియోగంపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఈ ఘటనపై కొందరు ప్రజాప్రతినిధులు, స్థానికులు స్పందిస్తూ ప్రభుత్వ కార్యాలయాల్లో హైరార్కీ వ్యవస్థ, కార్యాలయ మర్యాదలు తప్పనిసరిగా పాటించాలని సూచిస్తున్నారు. అధికారుల ఛాంబర్లు, కుర్చీలు వారి అధికారిక హోదాకు ప్రతీకలుగా భావించబడతాయని పేర్కొంటున్నారు. అయితే సంబంధిత ఉద్యోగి ఏదైనా అధికారిక పని నిమిత్తమే తాత్కాలికంగా అక్కడ కూర్చొని ఉండవచ్చని, పూర్తి వివరాలు తెలుసుకోకుండా నిర్ణయాలకు రావడం సరికాదని మరికొందరు అభిప్రాయపడుతున్నారు. ఘటన జరిగిన సమయంలో ఏఆర్ఐ కార్యాలయంలో ఉన్నారా? జూనియర్ అసిస్టెంట్ ఏ అవసరంతో ఆ ఛాంబర్‌లో కూర్చున్నారు? అనే అంశాలపై స్పష్టత రావాల్సి ఉంది. ప్రభుత్వ కార్యాలయాలపై ప్రజల్లో విశ్వాసం మరింత బలోపేతం కావాలంటే అధికారులు, ఉద్యోగులు కార్యాలయ నిబంధనలు, ప్రవర్తనా నియమావళిని కచ్చితంగా పాటించాలని స్థానికులు సూచిస్తున్నారు. ఈ ఘటనపై సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి వాస్తవ పరిస్థితులను వెల్లడించాలని ప్రజలు కోరుతున్నారు.

# తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహణ





### అమరవీరులకు నివాళులు.. లబ్ధిదారులకు ఆస్తులు, ఆర్థిక సహాయం పంపిణీ చేసిన మంత్రి కొండా సురేఖ

**వరంగల్, 2 జూన్ 2026(జై భీమ్ న్యూస్)**

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని వరంగల్‌లోని ఖిలా వరంగల్ ఖుష్‌మహల్ ప్రాంగణంలో మంగళవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అంతకుముందు మంత్రి కొండా సురేఖ, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, డీసీపీ అంకిత్ కుమార్, డీఎఫ్‌వో నిఖితతో కలిసి తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద పుష్పగుచ్ఛాలు సమర్పించి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం రాష్ట్ర అవతరణ దినోత్సవ సభలో పాల్గొని జిల్లా ప్రగతి సందేశాన్ని ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా అమరవీరుల కుటుంబ సభ్యులు, స్వాతంత్ర్య సమరయోధులను మంత్రి సన్మానించారు. అనంతరం వివిధ శాఖల ఆధ్వర్యంలో లబ్ధిదారులకు ఆస్తులు, ఆర్థిక సహాయాన్ని పంపిణీ చేశారు. అలాగే ప్రభుత్వ శాఖలు ఏర్పాటు చేసిన ప్రదర్శన స్టాళ్లను సందర్శించి వాటి పనితీరును పరిశీలించారు. రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని పీడీ–మెప్మా ఆధ్వర్యంలో 102 స్వయం సహాయక సంఘాలకు రూ.12 కోట్ల విలువైన బ్యాంక్ లింకేజీ చెక్కులను మంత్రి పంపిణీ చేశారు. డీఆర్‌డీఏ శాఖ ద్వారా బ్యాంక్ లింకేజీ చెక్కులు అందజేయడంతో పాటు స్నేహ గ్రూపులకు 11 సైకిళ్లను పంపిణీ చేశారు. జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ట్రాన్స్‌జెండర్లకు రూ.75 వేల చొప్పున ఎనిమిది సబ్సిడీ చెక్కులను అందజేశారు. విద్య, పర్యావరణ రంగాల్లో ప్రతిభ కనబరిచిన వారికి కూడా ఈ సందర్భంగా ప్రశంసా పత్రాలు అందజేశారు. డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో వయోజన విద్యకు సంబంధించిన 'ఉల్లాస్' సర్టిఫికెట్లు, కాలుష్య నియంత్రణ మండలి నిర్వహించిన సమ్మర్ క్యాంపుల్లో ప్రతిభ కనబరిచిన వారికి ప్రశంసా పత్రాలు అందజేశారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో సత్కరించారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం రెండో విడతలో ఇద్దరు లబ్ధిదారులకు, 2బీహెచ్‌కే పథకంలో ఒక లబ్ధిదారునికి కేటాయింపు పత్రాలను మంత్రి కొండా సురేఖ అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, వివిధ శాఖల సిబ్బంది, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

#### కలెక్టరేట్‌లో పతాకావిష్కరణ

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల గౌరవ వందనం స్వీకరించి రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు జి. సంధ్యారాణి, వై.వి. గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## కిట్స్ వాకర్స్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పెన్నులు, నోటు పుస్తకాల పంపిణీ

### ఉచిత కరాటే శిక్షణ పొందుతున్న విద్యార్థులకు ప్రోత్సాహక కానుకలు



**హన్మకొండ, 2 జూన్ 2026(జై భీమ్ న్యూస్)**

కిట్స్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత కరాటే శిక్షణ పొందుతున్న విద్యార్థులకు పెన్నులు, నోటు పుస్తకాలు, పండ్లను పంపిణీ చేశారు. గాజుల మోహన్, మహమ్మద్ యూసుఫ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత కరాటే శిక్షణ కార్యక్రమంలో పాల్గొంటున్న విద్యార్థులకు ఈ ప్రోత్సాహక కార్యక్రమాన్ని సోమవారం సాయంత్రం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కిట్స్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బొక్క కుమార్ మాట్లాడుతూ, పేద కుటుంబాల నుంచి వచ్చిన గాజుల మోహన్, మహమ్మద్ యూసుఫ్ కృషితో కరాటేలో బ్లాక్ బెల్ట్ సాధించి, తాము నేర్చుకున్న విద్యను విద్యార్థులకు ఉచితంగా అందించడం అభినందనీయమన్నారు. గత ఏడాది నుంచి వేసవి సెలవుల్లో విద్యార్థులకు ఉచితంగా కరాటే శిక్షణ ఇవ్వడం ద్వారా ఆత్మరక్షణ, శారీరక దృఢత్వం, మానసిక వికాసానికి తోడ్పడుతున్నారని కొనియాడారు. మానవ సేవే మాధవ సేవ అనే స్వామి వివేకానంద సందేశాన్ని ఆచరణలో చూపిస్తూ యువతకు మార్గదర్శకులుగా నిలుస్తున్న శిక్షకులను అభినందించారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి తోడ్పాటుగా పెన్నులు, నోటు పుస్తకాలు, పండ్లను అందజేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా శిక్షకులు గాజుల మోహన్, మహమ్మద్ యూసుఫ్ మాట్లాడుతూ, తమ ఉచిత కరాటే శిక్షణ కార్యక్రమాన్ని గుర్తించి విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేయడం ఆనందంగా ఉందన్నారు. భవిష్యత్తులో కూడా ఈ కళను మరింత మందికి అందించి, యువతలో ఆత్మవిశ్వాసం పెంపొందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. విద్యార్థులు చదువుతో పాటు సహపాఠ్యాంశాలపై కూడా దృష్టి సారించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో 303 జిల్లా డిప్యూటీ గవర్నర్ నాగమల్ల సుధీర్, వాకర్స్ అసోసియేషన్ కోశాధికారి గూడూరు లక్ష్మీనారాయణ, సభ్యులు డాక్టర్ రాజయ్య, ఏరుకొండ రమేష్ చరణ్, జి. రవికుమార్, సిహెచ్. సత్యనారాయణ, గంగినేని రవికుమార్, మేకల ప్రకాశ్, వి.ఎస్.ఎం. అనిల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవీ హసన్‌పర్తిలో నాన్-టీచింగ్ సిబ్బంది నియామకాలకు దరఖాస్తుల ఆహ్వానం

### మండల విద్యాశాఖ అధికారి ఎ. శ్రీనివాస్




**హసన్‌పర్తి, 2 జూన్ 2026(జై భీమ్ న్యూస్)**

హసన్‌పర్తి మండలంలోని కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయం (కేజీబీవీ)లో ఖాళీగా ఉన్న నాన్–టీచింగ్ సిబ్బంది పోస్టుల భర్తీకి అర్హత కలిగిన మహిళా అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మండల విద్యాశాఖ అధికారి ఎ. శ్రీనివాస్ తెలిపారు. పాఠశాలలో రెండు అసిస్టెంట్ కుక్ పోస్టులు, ఒక నైట్ వాచ్ ఉమెన్ పోస్టు ఖాళీగా ఉన్నాయని పేర్కొన్నారు. నైట్ వాచ్ ఉమెన్ పోస్టుకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు పదో తరగతి ఉత్తీర్ణులై ఉండాలని, గుర్తింపు పొందిన సెక్యూరిటీ ఏజెన్సీ ద్వారా శిక్షణ పొందిన వారికి ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలిపారు. అసిస్టెంట్ కుక్ పోస్టులకు ఏడో తరగతి ఉత్తీర్ణతను కనీస విద్యార్హతగా నిర్ణయించారు. ఈ నియామకాలు పూర్తిగా కాంట్రాక్టు ప్రాతిపదికన చేపట్టనున్నట్లు వెల్లడించారు. ఎంపికైన అభ్యర్థులు 11 నెలల పాటు లేదా విద్యా సంవత్సరం ముగిసే వరకు విధులు నిర్వహించాల్సి ఉంటుందని, పనితీరు సంతృప్తికరంగా లేకపోతే ఏ సమయంలోనైనా సేవలను రద్దు చేసే హక్కు యాజమాన్యానికి ఉంటుందని స్పష్టం చేశారు. హసన్‌పర్తి మండలానికి చెందిన మహిళా అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు తమ విద్యార్హతలు, ఇతర ధ్రువపత్రాల ప్రతులతో కూడిన దరఖాస్తులను జూన్ 4 ఉదయం 10 గంటల నుంచి జూన్ 8 సాయంత్రం 5 గంటలలోపు కేజీబీవీ హసన్‌పర్తిలో సమర్పించాలని సూచించారు. గడువు అనంతరం అందిన దరఖాస్తులు ఎట్టి పరిస్థితుల్లోనూ స్వీకరించబడవని పేర్కొన్నారు. దరఖాస్తుల పరిశీలన అనంతరం సమర్పించిన ధ్రువపత్రాల ఆధారంగా మెరిట్ జాబితా రూపొందించి, అభ్యర్థుల నైపుణ్యాలు, పనితీరును అంచనా వేసేందుకు ప్రత్యేక ఎంపిక ప్రక్రియ నిర్వహించనున్నట్లు తెలిపారు. ముగ్గురు మండల స్థాయి అధికారులతో కూడిన కమిటీ తుది ఎంపిక చేపడుతుందని వెల్లడించారు. మరిన్ని వివరాల కోసం కేజీబీవీ హసన్‌పర్తిని సంప్రదించాలని మండల విద్యాశాఖ అధికారి ఎ. శ్రీనివాస్ సూచించారు.

## 2027 గోదావరి పుష్కరాలు చరిత్రలో నిలిచిపోవాలి: చంద్రబాబు

### 2027 గోదావరి పుష్కరాలను అట్టహాసంగా నిర్వహించాలని సీఎం చంద్రబాబు ఆదేశం
### పుష్కరాల నాటికి పోలవరం ప్రాజెక్టును పూర్తి చేస్తామని వెల్లడి
### ధవళేశ్వరం నుంచి పోలవరం వరకు అఖండ గోదావరి కారిడార్ అభివృద్ధికి సూచన
### ఆరు జిల్లాల్లో 525 ఘాట్లు, 10 కోట్ల మంది భక్తులు వస్తారని అంచనా
### జూన్ 24 కల్లా సమగ్ర కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని ఆదేశం

**విజయవాడ, జై భీమ్ న్యూస్**

2027లో జరగనున్న గోదావరి పుష్కరాలను రాష్ట్ర చారిత్రక, సాంస్కృతిక, ఆధ్యాత్మిక వైభవాన్ని చాటేలా అత్యంత ఘనంగా నిర్వహించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. మంగళవారం సచివాలయంలో మంత్రుల కమిటీ, ఉన్నతాధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు. పుష్కరాల నాటికి పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసి జాతికి అంకితం ఇస్తామని, ఇది యాత్రికులకు అదనపు ఆకర్షణగా నిలుస్తుందని చంద్రబాబు పునరుద్ఘాటించారు. ధవళేశ్వరం నుంచి పోలవరం ప్రాజెక్టు వరకు ఉన్న ప్రాంతాన్ని 'అఖండ గోదావరి కారిడార్'గా అభివృద్ధి చేయాలని సూచించారు. పుష్కరాల కోసం అభివృద్ధి చేసే అన్ని మౌలిక సదుపాయాలు గోదావరి బేసిన్ ప్రాంతానికి శాశ్వత ఆస్తులుగా మారాలని ఆకాంక్షించారు. ఈ పుష్కరాలతో రాజమహేంద్రవరం ఒక ప్రధాన మహానగరంగా మారుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. పోలవరం, ఏలూరు, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కోనసీమ, కాకినాడ జిల్లాల్లో మొత్తం 525 ఘాట్లను సిద్ధం చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ పుష్కరాలకు దాదాపు 9.95 కోట్ల మంది భక్తులు పవిత్ర స్నానాలు ఆచరిస్తారని అధికారులు అంచనా వేస్తున్నారు. యాత్రికుల సౌకర్యార్థం రహదారి, రైల్వే ట్రాఫిక్ నిర్వహణపై దృష్టి పెట్టాలని, పుష్కర ఘాట్లకు క్రమపద్ధతిలో నంబర్లు కేటాయించాలని ఆదేశించారు. ప్రత్యేక రైళ్లు, కేంద్రం నుంచి ఆర్థిక సహాయం కోరుతూ కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌కు లేఖ రాయాలని అధికారులకు సూచించారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చేసిన క్షేత్రస్థాయి పర్యటన సిఫార్సులను కూడా ప్రణాళికలో చేర్చాలని తెలిపారు. జూన్ 24 నాటికి సమగ్ర కార్యాచరణ ప్రణాళికను సమర్పించాలని, ఆ తర్వాత పుష్కరాలకు అధికారికంగా కౌంట్‌డౌన్ ప్రారంభిస్తామని సీఎం వెల్లడించారు.

## వరంగల్ కోట అగడ్త అభివృద్ధి పనులను పరిశీలించిన కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి

### కోట సహజత్వం దెబ్బతినకుండా పునరుద్ధరణ పనులు చేపట్టాలని అధికారులకు ఆదేశం
### వరంగల్ ఖిల్లాకు యునెస్కో గుర్తింపు తీసుకురావడమే లక్ష్యం



**హన్మకొండ, 2 జూన్ 2026(జై భీమ్ న్యూస్)**

కాకతీయుల చారిత్రక వైభవానికి ప్రతీకగా నిలిచిన వరంగల్ కోట పరిసరాలు, చారిత్రక అగడ్త (మోట్) అభివృద్ధి పనులను కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ పర్యటనలో కుడా సీపీఓ అజిత్ రెడ్డి, టౌన్ ప్లానింగ్, ఇంజనీరింగ్ విభాగాల అధికారులు పాల్గొన్నారు. వరంగల్ కోట చుట్టూ ఉన్న అగడ్త రక్షణ, సుందరీకరణ పనుల పురోగతిని అధికారులతో కలిసి సమీక్షించిన ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, అభివృద్ధి పనులు చారిత్రక వారసత్వానికి భంగం కలగకుండా చేపట్టాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాకతీయ రాజులు శత్రువుల నుండి కోటను రక్షించుకునేందుకు నిర్మించిన అగడ్తను పర్యాటకులను ఆకర్షించే విధంగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. అగడ్తలో పేరుకుపోయిన గుర్రపుడెక్క, వ్యర్థాలను తొలగించి, స్వచ్ఛమైన నీరు నిరంతరం ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వరంగల్ ఖిల్లాకు అంతర్జాతీయ స్థాయిలో యునెస్కో ప్రపంచ వారసత్వ గుర్తింపు తీసుకురావడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. పురావస్తు శాఖ నిబంధనలకు అనుగుణంగా సమగ్ర నివేదికలు, ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు వెల్లడించారు. అభివృద్ధి పనుల పేరుతో వరంగల్ కోట పురాతన శైలికి, చారిత్రక కట్టడాల సహజత్వానికి ఎలాంటి నష్టం వాటిల్లకూడదని కాంట్రాక్టర్లు, అధికారులకు సూచించారు. ఆధునిక సదుపాయాలు కల్పిస్తూనే కాకతీయుల నాటి వైభవం ప్రతిబింబించేలా పనులు చేపట్టాలని ఆదేశించారు. పర్యాటకుల కోసం ప్రత్యేక వాకింగ్ ట్రాక్‌లు, పచ్చదనం, రాత్రి వేళల్లో కోట అందాలను తిలకించేలా ఆధునిక లైటింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో వరంగల్ నగరానికి పూర్వ వైభవం తీసుకురావడానికి ప్రత్యేక నిధులు కేటాయిస్తున్నారని, చారిత్రక సంపదను పరిరక్షిస్తూ ఓరుగల్లును అంతర్జాతీయ స్థాయి పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తామని అన్నారు. కుడా ఆధ్వర్యంలో కొనసాగుతున్న అన్ని పెండింగ్ పనులను నాణ్యతా ప్రమాణాలతో, యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కుడా ఉన్నతాధికారులు, ఇంజనీరింగ్ సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## పర్యావరణ అవగాహన కార్యక్రమాల్లో ప్రతిభ కనబరిచిన పాఠశాలలకు ప్రశంసా పత్రాలు




**వరంగల్, 2 జూన్ 2026(జై భీమ్ న్యూస్)**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ 99 రోజుల ప్రజా పాలన–ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల్లో పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించేందుకు నిర్వహించిన కార్యక్రమాల్లో విశేష ప్రతిభ కనబరిచిన పాఠశాలలకు ప్రశంసా పత్రాలు అందజేశారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని చారిత్రాత్మక వరంగల్ కోటలోని ఖుష్ మహల్ ప్రాంగణంలో మంగళవారం నిర్వహించిన వేడుకల్లో రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఈ ప్రశంసా పత్రాలను ప్రదానం చేశారు. ప్రజా పాలన––ప్రగతి ప్రణాళికలో భాగంగా పాఠశాలల్లో నిర్వహించిన వేసవి శిబిరాల్లో పర్యావరణ గీతాలు, నాటికలు, ఆటలు, చర్చావేదికలు, సృజనాత్మక కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో పర్యావరణ చైతన్యాన్ని పెంపొందించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమాల అమలులో విశేష ప్రతిభ కనబరిచిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కొండూరు (రాయపర్తి మండలం), తెలంగాణ మోడల్ స్కూల్, గవిచర్ల (సంగెం మండలం), తెలంగాణ మోడల్ స్కూల్, బుధరావుపేట (ఖానాపూర్ మండలం) పాఠశాలలు ప్రశంసా పత్రాలను అందుకున్నాయి. ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపాళ్లు ఈ ప్రశంసా పత్రాలను స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ, విద్యార్థుల్లో చిన్ననాటి నుంచే పర్యావరణ పరిరక్షణ పట్ల బాధ్యతాయుతమైన దృక్పథాన్ని పెంపొందించడంలో విద్యాసంస్థలు కీలక పాత్ర పోషిస్తున్నాయని అన్నారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత అని, విద్యార్థులు సమాజంలో మార్పుకు దూతలుగా నిలవాలని సూచించారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణలో పాఠశాలల భాగస్వామ్యం అభినందనీయమని, విద్యార్థుల్లో పర్యావరణ స్పృహ పెంపొందించేందుకు చేపడుతున్న కార్యక్రమాలు భవిష్యత్తులో సుస్థిర అభివృద్ధికి దోహదపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి రంగయ్య నాయుడు, ఎన్‌జీసీ జిల్లా సమన్వయకర్త డాక్టర్ కె. శ్రీనివాస్, ఏఎంఓ సుజన్ తేజ తదితరులు పాల్గొన్నారు. ప్రశంసా పత్రాలు అందుకున్న పాఠశాలల యాజమాన్యాలు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులను జిల్లా అధికారులు అభినందించారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

# ‘యూఫోరియా’ నా కెరీర్‌లో ఓ మైలురాయి

దర్శకుడు గుణశేఖర్
‘యూఫోరియా’ తన కెరీర్‌లో ప్రత్యేకమైన చిత్రమన్న గుణశేఖర్
పుట్టినరోజు సందర్భంగా మీడియాతో ప్రత్యేకంగా మాట్లాడిన దర్శకుడు
మార్కెటింగ్ లోపాలను అంగీకరించిన గుణశేఖర్
కథకు ముందు హీరో ఎంపిక వద్దన్న కొత్త సిద్ధాంతం
సోషల్ మీడియాలో వచ్చిన స్పందనతో సంతృప్తి వ్యక్తం



తన తాజా చిత్రం ‘యూఫోరియా’ తన కెరీర్‌లోనే ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలిచిందని ప్రముఖ దర్శకుడు గుణశేఖర్ పేర్కొన్నారు. మంగళవారం తన 62వ పుట్టినరోజు సందర్భంగా మీడియాతో ప్రత్యేకంగా మాట్లాడిన ఆయన, సాధారణంగా పుట్టినరోజున మీడియా ముందుకు రాని తాను ఈసారి ప్రేక్షకుల స్పందన కారణంగా మాట్లాడాల్సి వచ్చిందని తెలిపారు. ‘యూఫోరియా’ విడుదల తర్వాత సోషల్ మీడియాలో వచ్చిన విశ్లేషణాత్మక స్పందనలు, రివ్యూలు తనలో కొత్త ఉత్సాహాన్ని నింపాయని గుణశేఖర్ చెప్పారు. ఈ సినిమా ఓటీటీల్లో కూడా మంచి ట్రెండ్ సాధిస్తోందని, థియేటర్లలో చూడలేకపోయామని పలువురు ప్రేక్షకులు చెప్పడం తనకు ఆనందంగా ఉందని పేర్కొన్నారు. అయితే ఈ సినిమాకు తానే నిర్మాతగా ఉండటంతో మార్కెటింగ్ పరంగా కొన్ని లోపాలు జరిగాయని ఆయన అంగీకరించారు. నిర్మాణం, దర్శకత్వం రెండూ తానే చూసుకోవడం ఒక విధంగా మైనస్ అయ్యిందని, భవిష్యత్తులో నిర్మాణ భాగస్వాములతో కలిసి పనిచేస్తానని స్పష్టం చేశారు. మైనర్ల నేరాలు, మాదకద్రవ్యాల వినియోగం వంటి సామాజిక సమస్యల ఆధారంగా ‘యూఫోరియా’ను రూపొందించినట్లు ఆయన తెలిపారు. ఇలాంటి అంశాలపై యువతలో అవగాహన పెరగాలనే ఉద్దేశంతో ఈ చిత్రం తీశానని చెప్పారు. అలాగే తన సినిమా ఆలోచనా విధానంలో మార్పు వచ్చిందని చెబుతూ, “ముందుగా కథను సిద్ధం చేసుకుని, ఆ తర్వాత దానికి సరిపోయే నటీనటులను ఎంపిక చేయాలి” అనే కొత్త సిద్ధాంతాన్ని వెల్లడించారు. ‘ఒక్కడు’, ‘రుద్రమదేవి’, ‘శాకుంతలం’ వంటి చిత్రాలతో గుర్తింపు పొందిన గుణశేఖర్, ‘యూఫోరియా’కు భిన్నమైన సృజనాత్మక ప్రయాణంగా నిలిచిందని పేర్కొన్నారు.

# విజయవాడ ఈవెంట్ తర్వాత.. హైదరాబాద్‌పై ‘పెద్ది’ యూనిట్ ఫోకస్



మెగా పవర్ స్టార్ రాం చరణ్ కథానాయకుడిగా, దర్శకుడు బుచ్చిబాబు సన రూపొందించిన పాన్ ఇండియా చిత్రం ౹ావసఽఱ విడుదలకు సమయం దగ్గర పడుతుండటంతో చిత్ర యూనిట్ ప్రమోషన్లను వేగవంతం చేసింది. ఈ నెల 4న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్న ఈ సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. నిన్న విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో జరిగిన ప్రీ-రిలీజ్ ఈవెంట్ భారీ జనసందోహం మధ్య అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమానికి వచ్చిన స్పందనతో సినిమాపై ఉన్న హైప్ మరింత పెరిగింది. ఇక ఈ ఉత్సాహాన్ని కొనసాగిస్తూ, నేడు హైదరాబాద్‌లో బంజారాహిల్స్‌లోని ఓ ప్రైవేట్ హోటల్‌లో గ్రాండ్ ప్రెస్ మీట్ నిర్వహించేందుకు చిత్ర బృందం సిద్ధమైంది. ఈ కార్యక్రమానికి రాం చరణ్ తో పాటు హీరోయిన్ జాన్వీకపూర్, సంగీత దర్శకుడు ఏఆర్ రహమాన్, దర్శకుడు బుచ్చిబాబు సన, అలాగే జగపతి బాబు, దివ్యెందు శర్మ తదితరులు హాజరుకానున్నారు. ఈ సందర్భంగా సినిమా కథ, పాత్రల విశేషాలు, అలాగే చివరి నిమిషం అప్‌డేట్స్‌ను మీడియాతో పంచుకోనున్నారు. విలేజ్ స్పోర్ట్స్ డ్రామా నేపథ్యంలో తెరకెక్కిన ఈ చిత్రానికి ఇప్పటికే విడుదలైన టీజర్లు, ట్రైలర్, పాటలు సోషల్ మీడియాలో భారీ స్పందన పొందాయి. ముఖ్యంగా రామ్ చరణ్ కొత్త లుక్, బుచ్చిబాబు టేకింగ్, ఏఆర్ రెహమాన్ సంగీతం సినిమాకు ప్రధాన ఆకర్షణలుగా నిలుస్తున్నాయి. మరోవైపు, విడుదలకు ముందు ప్రీమియర్ షోలు ఓవర్సీస్‌తో పాటు ఎంపిక చేసిన ప్రాంతాల్లో రాత్రి నుంచే ప్రారంభం కానున్నాయి. దీంతో సినిమాకు సంబంధించిన మొదటి టాక్ త్వరలోనే బయటకు వచ్చే అవకాశం ఉంది. భారీ అంచనాల మధ్య విడుదలవుతున్న ఈ చిత్రం, రామ్ చరణ్ కెరీర్‌లో మరో మైలురాయిగా నిలుస్తుందనే నమ్మకం అభిమానుల్లో ఉంది.



# ‘ఐరన్ లెగ్’ ట్రోలింగ్‌పై కృతి శెట్టి ఘాటు స్పందన

‘ఉప్పెన’ సినిమాతో ఒక్కసారిగా స్టార్‌గా మారిన కృతి శెట్టి, తనపై జరుగుతున్న సోషల్ మీడియా ట్రోలింగ్‌పై ఎట్టకేలకు స్పందించారు. ఉప్పెన తర్వాత ‘బంగార్రాజు’, ‘శ్యామ్ సింగ రాయ్’ వంటి చిత్రాలతో మంచి గుర్తింపు వచ్చినప్పటికీ, ఆ తరువాత ఆమె నటించిన పలు తెలుగు సినిమాలు బాక్సాఫీస్ వద్ద నిరాశపరిచాయి. అదేవిధంగా తమిళంలో వచ్చిన ‘లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ’ ‘వా వా వాతియార్’ చిత్రాలు కూడా ఆశించిన ఫలితాన్ని ఇవ్వకపోవడంతో, నెటిజన్లు ఆమెను ‘ఐరన్ లెగ్’ అంటూ ట్రోల్ చేయడం ప్రారంభించారు. ఈ ట్రోలింగ్‌పై ఒక ఇంటర్వ్యూలో మాట్లాడిన కృతి శెట్టి, తనపై వస్తున్న విమర్శలను తీవ్రంగా తిప్పికొట్టారు. సినిమా ఫ్లాప్ అయితే దానికి హీరోయిన్లను బాధ్యులుగా చేయడం పూర్తిగా అన్యాయమని ఆమె పేర్కొన్నారు. చాలా సినిమాల్లో హీరోయిన్ల పాత్ర నిడివి తక్కువగా ఉంటుందని, కథ, దర్శకత్వం, నిర్మాణ నిర్ణయాల్లో తమకు పెద్దగా పాత్ర ఉండదని స్పష్టం చేశారు. అలాంటప్పుడు ‘ఐరన్ లెగ్’ వంటి ట్యాగ్‌లు వేయడం తగదని ఆమె వ్యాఖ్యానించారు. అంతేకాదు, సక్సెస్‌ఫుల్ సినిమా ఎలా అవుతుందో ముందుగానే ఎవరికీ తెలియదని ఘాటుగా స్పందించారు. కృతి శెట్టి వ్యాఖ్యలు ప్రస్తుతం టాలీవుడ్, కోలీవుడ్ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. ఒక వర్గం ఆమెకు మద్దతు తెలుపుతుండగా, మరో వర్గం మాత్రం ఆమె వ్యాఖ్యలను విమర్శిస్తోంది. హీరోయిన్ సమయంలో క్రెడిట్ తీసుకుంటారని, ఫ్లా సమయంలో బాధ్యత తీసుకోవాలన్న అభిప్రాయాలు కూడా నెటిజన్లలో వినిపిస్తున్నాయి.